# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 4, సంచిక 4 | మార్చి, 2024 | పుటలు 20

## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | బహిరంగ వేదిక |
| 6 | సంపాదకీయం, ముఖాముఖీ |
| 7-8 | ఆలంబన క్షేత్రం |
| 9 | ఏ.ఐ.ఎస్.కే.ఏ. |
| 9 | తెలంగాణ |
| 10-12 | ఆంధ్ర ప్రదేశ్ |
| 13 | ఛత్తీస్గఢ్ |
| 13 | పశ్చిమ బెంగాల్ |
| 14-15 | కలం స్నేహితులు |
| 16 | వివాహ వేదిక |
| 17 | సౌందర్యమస్తు |
| 18 | ప్రతిభాస్థలి |
| 18 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 19 | మీ మాట! |
| 19 | మన సంపదలు |
| 20 | ఐక్యవేదిక కాలమ్ |


## ఒక గొప్ప అవకాశం!

శ్రీకాకుళం జిల్లాలో 1925లో జాతీయ స్థాయి శిష్టకరణం సంఘం ఒకటి ఏర్పడినట్లు కొన్ని పాత రికార్డులు లభించాయని వినికిడి. ఆ సంఘం వారసత్వం ఇప్పుడు ఎవరిదో స్పష్టంగా తెలియదు, కానీ ఇది శిష్టకరణాలందరూ కలిసి మన కుల సభ్యులు మొదటి సారి పద్ధతిగా జాతీయ స్థాయిలో కలసి రావడం యొక్క శతాబ్దిని జరుపుకోవడానికి ఒక మంచి అవకాశాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా 2025లో ఘనంగా వేడుకలకు సన్నాహాలు జరుగుతున్నాయని లేఖకు సమాచారం అందింది. (దీనికి సంబంధించిన వార్త తదుపరి పేజీలో చూడండి.)

గతంలో ఒకటి, రెండు సార్లు ఈ లేఖ పేజీల్లో, మనలో ప్రత్యర్థి గ్రూపులు లేదా సంఘాలు వేర్వేరుగా కార్యకలాపాలు నిర్వహిస్తూ తామే నిజమైన ప్రతినిధులుగా చెప్పుకోవడంతో మన మధ్య ఐక్యత కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశాం. హైదరాబాద్, ఏపీ, చత్తీస్గఢ్, ఖరగ్పూర్ వంటి చోట్ల ఇది తరచూ కనిపిస్తుంది. అదృష్టవశాత్తు, ఇది పెద్దగా తేడాను కలిగించలేనట్లుగానే ఉంది, ఎందుకంటే, మన నాయకులు ఎడమొఖం పెడముఖంగా ఉన్నా, ఎవరి హోదాలో వారు ప్రతి ఒక్కరూ మన కులాభివృద్ధికి మంచి సేవ చేస్తున్నారు. అలాగే రాజకీయంగా క్రియాశీలకంగా ఉన్న మరికొందరికి కూడా ఇది వర్తిస్తుండవచ్చు. టీడీపీ, వైసీపీ, బీజేపీ తదితర పార్టీల మద్దతుదారుల మధ్య వైరం ఉండే అవకాశం ఉన్నా, ఎవరి రంగంలో వారు చేస్తున్న సేవలు అభినందనీయం. ఈ సమస్య, ఈ "ఒకరితో ఒకరు శత్రుత్వం, కానీ సమాజం విషయానికి



వస్తే సేవ" మన తరువాతి తరం "యువ" నాయకులలో కూడా కనిపిస్తుంది!

అయినా సరే, నేను చెప్పినట్లు, మన విభేదాలను పక్కనపెట్టి మనమందరం కలిసి రావడానికి ఒక మహత్తర అవకాశం మనముందుకు వచ్చినట్టుంది. పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుపుకోవడానికి సంఘం సభ్యుల వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భం కంటే మంచి సందర్భం ఏముంటుంది?

అందరి భాగస్వామ్యంతో ఆ ఘనమైన శతజయంతి కోసం అందరం ఎదురుచూద్దాం.

*- నరహరినాథ్ శేఖరమంత్రి*
*వ్యవస్థాపక ప్రచురణకర్త, శిష్టకరణం లేఖ*
*సభ్యులు, శిష్టకరణం ఐక్యవేదిక*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురించబడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏపైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## శిష్టకరణం సమాజ శతాబ్ది ఉత్సవాలు

దేశవిదేశాలలో ఉన్న అఖిల భారత శిష్టకరణ బంధుజనులందరికీ ఒక శుభవార్త!

ప్రియమైన శిష్టకరణం బంధువులారా అందుకోండి మా శుభాభివందనములు!!

కొన్ని వందల ఏళ్లనుండి కలాన్ని, కాయకష్టాన్ని నమ్ముకొని మన శిష్టకరణాలు అనేక రాష్ట్రాలు, ప్రాంతాలలో విస్తరించి జీవనం సాగిస్తూ గత వంద సంవత్సరాలుగా అత్యధికంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో స్థిరపడ్డారు. అంతేకాక బరంపూర్, నాగపూర్, జంషడ్ పూర్, ఖరగ్ పూర్, రాయపూర్, బెంగుళూరు, ఢిల్లీ వంటి ఎన్నో ప్రాంతాల్లో, విదేశాల్లో ఉద్యోగ వ్యాపారరీత్యా వలసపోయి, స్థానికంగా మన కులసంఘాలను స్థాపించి తమ ఉనికిని చాటుకుంటున్నారు. చరిత్ర తిరగేస్తే, దాదాపు 100 ఏళ్ల క్రితం 1925 సం. లో మన సమాజాన్ని జాతీయ స్థాయిలో ఏకం చేయాలనే దివ్య సంకల్పంతో ఆనాటి కులపెద్దలు కొందరు శ్రీకాకుళం జిల్లాలోని జలుమూరు గ్రామంలో "అఖిల భారత శిష్టకరణ సంఘం" స్థాపించారని అధికార పత్రాల ఆధారంగా ఋజువైంది. ఈ వందేళ్ళ కాలగమనంలో ఎన్నో ఒడుదిడుకులకు మార్పులకు లోనై ఈనాడు "ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్ (AISKA)" రూపంలో కొనసాగుతూ, అన్ని ప్రాంతాల శిష్టకరణాల సంఘాలను సంఘటితం చేస్తూ, AISKA సమాఖ్య జాతీయ స్థాయిలో బలపడుతున్నదని మనమంతా గర్వపడాలి.

ఈ నేపథ్యంలో నిజంగా మనమంతా గర్వించాల్సిన రోజు ఆసన్నమైంది. 1925 లో ఆరంభమైన మన సంఘం వచ్చే ఏడాది 2025 లో శిష్టకరణ శతాబ్ది ఉత్సవాలు (1925 - 2025) పెద్ద ఎత్తున నిర్వహించడానికి సమాయత్తమౌతున్నది. అఖిల భారత శిష్టకరణ సంఘం (AISKA) కార్యవర్గ సభ్యులు తేదీ 04.02.2024, ఆదివారం నిర్వహించిన జూమ్ అంతర్జాల సమావేశంలో AISKA ఎనిమిది (8) రాష్ట్రాల ప్రతినిధుల సమక్షంలో ఈ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుటకు ఏకగ్రీవ తీర్మానం చేయడమైనదని తెలియపరుచుటకు సంతోషిస్తున్నాము.

కావున మన సమాజ ప్రముఖ నాయకులు, సంఘ ప్రతినిధులు, యువ నాయకులు, మహిళా నాయకులతో పాటు అన్ని వర్గాల వారు భేదాభిప్రాయాలను విడనాడి, ఐక్యతతో చేతులు కలిపి, అరుదుగా నూరేళ్ళకోసారి వచ్చే ఈ ఉత్సవాలను అద్భుతంగా "నభూతో నభవిష్యతి" అన్నట్లు చారిత్రాత్మక మైలురాయిగా జరుపుకుందామని పిలుపు నిస్తున్నాము. ఇంతటి ఘనమైన సదావకాశం మన తరానికి దక్కడం అదృష్టంగా భావించి "శిష్టకరణం చరిత్ర"లో ఎప్పటికీ నిలిచిపోయే విధంగా 2025 సం.లో ఘనంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుందామని తామందరికి విన్నపం చేస్తూ... ఈ ప్రయత్నంలోకి ఇవే మీకు మా స్వాగత సుమాంజలులు. సాదర ఆహ్వానాలు మన్నించి ఆదరిస్తారని, ఈ పవిత్ర కార్యక్రమంలో పాలుపంచుకుంటారని ఆశిస్తున్నాం.



ప్రాంతాలవారీగా వివిధ నామాంతరాలతో "కరణాలు, చిట్టికరణాలు, శిష్టకరణాలు" వంటి శాఖోపశాఖలుగా విడిపోయి ఉన్న మనమంతా ఒకటే అని గుర్తించి ఒకే సమాజంగా ఏకమై సంఖ్యాపరంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతమై ఇతర కులాలకు తీసిపోని విధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ఈ చారిత్రాత్మక ఘట్టం వేదిక కానున్నది. ఈ విధంగా దేశవ్యాప్తంగా శాశ్వతమైన పటిష్టమైన "శిష్టకరణ ఐక్యసమాజం" నిర్మించగలమని తెలియజేసుకుంటూ...

మీ అందరివాడు...

*అధ్యక్షులు*
*కృష్ణారావు శిష్టకరణం డబ్బీరు*
*ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్, హైదరాబాద్*
*8247657735*

## ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఓ.బి.సి బిల్లు ప్రవేశం లేదు

అకుంఠిత దీక్షతో నిరంతరం శ్రమించి, ఎటువంటి చిన్న అవకాశాన్నికూడా వదలకుండా శిష్టకరణ ఓ.బి.సి కోసం ప్రయత్నాలు సాగించడం జరిగింది. ఇందుకోసం ఎంతో వ్యయప్రయాసలకోర్చి పాటుపడిన ప్రతి ఒక్క శిష్టకరణ నాయకునికీ వారి వెనకనుండి సపోర్టు అందించిన ప్రతి ఒక్క శిష్టకరణసభ్యునికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

అయితే దురదృష్టవశాత్తూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంవారు ఏ సామాజిక వర్గానికీ ఓబిసి ప్రసాదించలేదు. యన్.సి.బి.సి హియరింగు ముగిసి వారి సిఫార్సులు కూడా కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ కార్యాలయానికి చేరాయి. అన్ని రాజకీయ పార్టీలవారూ బిజేపి, వైయస్సార్సిపి మరియు తెలుగుదేశం తదితర పార్టీలన్నీ మన న్యాయమైన కోరికను సిఫార్సు చేశాయి. అయినా ప్రస్తుత ప్రభుత్వం వారి చివరి పార్లమెంటు సమావేశాల్లో ఓ.బి.సి బిల్లు ప్రవేశ పెట్టలేకపోవడం దురదృష్టం. గత 15 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ పథకాలను, కేంద్ర విద్యా సంస్థలలో ప్రవేశాలకు, కేంద్ర సంస్థలైన రైల్వేలు, బ్యాంకులు, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలో ఉద్యోగాలు పొందడంలోనూ అన్యాయానికి గురవుతున్నాము. 15 సంవత్సరాలుగా జాప్యం వలన ఎన్నో అవకాశాల్ని కోల్పోవడం జరిగింది. మరెంతకాలానికి మనకి న్యాయం జరుగుతుందో తెలియదు. మరలా ఎన్నికలయి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరవాతనే ఓబిసి అయే అవకాశముంటుంది.

ఈ విషయంగా శిష్టకరణాలందరికి సమాచారం తెలియపర్చడం మా బాధ్యత. అందుకే ఈ విషయం తెలియజేస్తున్నాము. ఈ విషయంగా మన నాయకుల ప్రయత్నలోపమేమీలేదని వినమ్రపూర్వకంగా తెలియజేస్తున్నాము. మరలా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరవాత మన ప్రయత్నాలు కొనసాగించి ఓబిసి సాధిస్తామని నమ్మకం ఉంది.

*పోలుమహంతి ఉమామహేశ్వరరావు*
*ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం(63/1979)*
*మరియు కార్యవర్గసభ్యులు*
*18-2-2024*

## ఆడియో రూపంలో 'భగవద్గీత' - ఆర్పీ పట్నాయక్

తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ చాలా రోజుల తర్వాత మరో కొత్త ప్రయోగంతో ముందుకు రాబోతున్నారు. 'భగవద్గీత' ను నేటి యువతకు అందించడానికి ఆడియో రూపంలో తీసుకురానున్నట్లు ప్రకటించారు.




ఇంతకుముందు 'భగవద్గీత' అంటే తెలుగువారికి మొదట గుర్తొచ్చే పేరు ఘంటసాల. పార్థాయ ప్రతిబోధితాం భగవత నారాయణేన అంటూ భగవద్గీతపై ఘంటసాల పాడిన పాటలు ఇప్పటికీ వినిపిస్తుంటాయి. అయితే ఇదే గీతను నేటి యువత కోసం కొత్తగా తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. "నేటి యువతకు సరైన మార్గ నిర్దేశం చేసే అత్యద్భుత తత్వజ్ఞానం మరియు జీవన మార్గం చూపించే శాస్త్రం భగవద్గీత కు మించి ఇంకెక్కడా దొరకదు. అందరికీ అర్థమయ్యేలా ఈ సంపూర్ణ భగవద్గీత తాత్పర్యం (సంస్కృత శ్లోకాలు లేకుండా) నేటి యువత కోసం నేను రికార్డ్ చేసాను. పూర్తి వివరాలతో తొందర్లో వస్తాను." అంటూ ఆర్పీ పట్నాయక్ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చారు.

# కీర్తి కిరీటాలు

## గిరిధర్ పట్నాయక్ స్టార్టప్ కు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్

నిత్యం ప్రయాణ బడలిక, బిజీ లైఫ్ స్టైల్స్ తో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగం చేస్తుండటంతో, వారికి రోజూ వంట పని కష్టమవుతుంది. వైజాగ్ కు చెందిన డ్రీమ్ బాట్ అనే స్టార్టప్, పౌష్టికాహారాన్ని వండే పూర్తి ఆటోమేటిక్ రోబోటిక్ కుకింగ్ శ్రేణిని తయారు చేస్తోంది. ఆ సాంకేతిక పరిజ్ఞానం, భవిష్య దృష్టి, కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం రూ. 70 లక్షల గ్రాంట్లు మంజూరు చేసింది. శ్రీ గిరిధర్ పట్నాయక్ ఈ సంస్థకు నేతృత్వం వహిస్తున్నారు. "మన సంపదలు" శీర్షికన లేఖలో ఆధ్యాత్మిక కాలమ్ రచయితగా వీరు మన పాఠకులకు సుపరిచితులు.



## మద్రాసు యూనివర్శిటీ నుంచి శ్రీ సతీష్ కు పీ.హెచ్.డి

చీఫ్ ఆఫ్ లేబొరేటరీ, ఇంటర్‌ఫీల్డ్ ల్యాబ్స్, వి.ఎస్ కృష్ణ కళాశాల కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌లోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులు, విశాఖపట్నంకు చెందిన డాక్టర్ పక్కి ఉమా వెంకట సతీష్, 6-8-2023 న జరిగిన కాన్వొకేషన్‌లో, ఆర్గానిక్ కెమిస్ట్రీ సబ్జెక్టులో, మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టా పొందారు. వ్యక్తిగతంగా హాజరు కాలేకపోవడంతో పోస్టు ద్వారా ఒరిజినల్ సర్టిఫికేట్ పొందారు.





University of Madras

FACULTY OF SCIENCE

The Senate of the University of Madras hereby makes known that UMA VENKATA SATEESH PAKKI has been conferred the

DEGREE OF DOCTOR OF PHILOSOPHY

he/she having been certified by duly appointed examiners to be qualified to receive the same in the year 2020

Given under the seal of the University of Madras at Chennai this 6th Day of August 2023

Title of the Thesis: "CATALYTIC CONVERSION OF AGRICULTURAL BIOMASS INTO BIOGENIC MATERIALS" - (Organic Chemistry - Analytical Chemistry) - (Inter-Disciplinary)

Ph.D. Degree has been awarded in accordance with the minimum standards and procedure of the regulations of the University Grants Commission 2009.

Registrar

Vice-Chancellor

## అమెరికాలో తనదైన ముద్ర వేస్తున్న "4 షాట్స్ ఎంటర్టైన్మెంట్"

ఒహాయో, అమెరికాలో ఒక యువ వ్యవస్థాపక బృందం, వినోద కార్యక్రమాలలో వారి వినూత్న విధానంతో దృష్టిని ఆకర్షిస్తోంది. పవన్ అడివి, సుమ వర్మ కుప్పిలి, సంధ్య కోట, సాయి శ్రీనివాస్ పెనుమర్తి స్థాపించిన 4 షాట్స్ ఎంటర్టైన్మెంట్ ఇటీవలే ఏడాది పూర్తి చేసుకుని దక్షిణాసియా సంస్కృతుల స్ఫూర్తిని అమెరికన్ మిడ్ వెస్ట్ కు పరిచయం చేయడానికి వారు చేసిన కృషిని హైలైట్ చేసింది. వారిలో ఒకరు, సుమ వర్మ కుప్పిలి, మన శిష్టకరణ కులానికి చెందినవారు కావడం ఆనందదాయకం. గత ఏడాది కాలంగా ప్రేక్షకులకు మరపురాని అనుభవాలను పంచుతూ వరుస కార్యక్రమాలను వారు నిర్వహిస్తున్నారు.

హైదరాబాద్ కు చెందిన ఈ సంస్థ వ్యవస్థాపకులు ఒహియోకు మకాం మార్చాక, స్వదేశంలో ఎంజాయ్ చేసిన బాలీవుడ్, టాలీవుడ్ పార్టీలకు అక్కడ అవకాశాలు తక్కువని గమనించారు. "ఈ శూన్యతను పూడ్చాలని నిశ్చయించుకుని, ఒహాయోలో హైదరాబాద్ యొక్క డోలాయమాన రాత్రి జీవితాన్ని పునర్నిర్మించడానికి పూనుకున్నాము" అని పవన్ అన్నారు.



వారి ఇటీవలి ప్రదర్శన, "2024 న్యూ ఇయర్ ఈవ్ గాలా", స్థానిక సంస్థలు మరియు కళాకారుల సహకారంతో, వివిధ వినోద కార్యక్రమాలతో సాగింది: ఎ కిడ్స్ కార్నివాల్, ఫైర్ పెర్ఫార్మెన్స్, ఫ్యాషన్ షో మరియు విద్యా వోక్స్ యొక్క థ్రిల్లింగ్ ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి

రెండో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఒహియోను దాటి ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పవన్ తెలిపారు. "కొత్త తరం భారతీయ సంస్కృతిని అమెరికాకు పరిచయం చేయడమే మా లక్ష్యం. హైదరాబాద్ యొక్క ఉత్సాహభరితమైన రాత్రి జీవితాన్ని రుచి చూడాలనుకునేవారికి, 4 షాట్స్ ఎంటర్టైన్మెంట్ ఒక సృజనాత్మక, సమాజ కేంద్రంగా నిలుస్తుంది, అభిరుచి మరియు ఆశయంతో ముందుకు సాగే మార్గాన్ని మార్గనిర్దేశం చేస్తుంది." అని అన్నారు.

## సేవలకు గుర్తింపుగా శిష్టకరణ ప్రముఖుల సన్మానం



వివిధ సేవా కార్యక్రమాల ద్వారా జనంతో మమైకమవుతున్న శిష్టకరణ ప్రముఖులను ఏపీ శిష్టకరణ సంఘం అసోసియేట్ అధ్యక్షులు లయన్ డొంకాడ అనిల్ కుమార్ సత్కరించారు. శుక్రవారం ఆయన నివాసం లో జరిగిన కార్యక్రమం లో వైఎస్సార్సీపీ విశాఖపట్నం జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, ఏపీ శిష్టకరణ సంఘం మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, ఏపీ శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, మహిళా విభాగం కార్యదర్శి మండవకురిటి లక్ష్మి లను సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ఏపీ శిష్టకరణ కార్పొరేషన్ చైర్పర్సన్ అనూష పట్నాయక్ మరియు ఏపీ శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్.ఎన్.కే మహంతి లు తనకు ఆదర్శమని వారి సూచనలతో శిష్టకరణ సంఘానికి మరిన్ని సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. సత్కారగ్రహీతల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో పీఎం పాలెం సిస్టకరణాల సేవా సంఘం ఉపాధ్యక్షురాలు లయన్ డొంకాడ వసంత, పి దుర్గా దేవి భవాని, పి సతి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి కిరీటాలు

## ఆంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చే శ్రీ సుధాకర్ కు సత్కారం



ఆంధ్రప్రదేశ్శ ప్రభుత్వ ఉద్యోగులు సంఘం గజపతినగరం తాలూకా శాఖ అధ్యక్షుడుగా ఉన్న సుధాకర్ పట్నాయిక్. బి.సి, ఎస్.సి, ఎస్.టి & మైనారిటీ ఎంప్లాయిస్ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ, విజయనగరం జిల్లా జే.ఏ.సీ చైర్మన్ గా నియమించిన సంధర్భంగా, ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్ విశాఖపట్నం లో ఫిబ్రవరి 10వ తేదిన, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి గారిచే అభినందన సత్కారం జరిగింది.

## శ్రీ ప్రతాప్ కుమార్ కి ఉత్తమ విలేకరిగా గుర్తింపు



28-1-2024 నాడు విశాలాంధ్ర దినపత్రిక వారి ఆధ్వర్యంలో రామభద్రపురంలో ఉత్తరాంధ్ర స్థాయిలో జరిగిన ఒక కార్యక్రమంలో విశాలాంధ్ర దినపత్రికలో విజయనగరం టౌన్ లో రిపోర్టర్గా పనిచేస్తున్న శ్రీ మరుపల్లి ప్రతాప్ కుమార్ కి ఉత్తమ విలేకరిగా గుర్తించి సన్మానం చేశారు.

## శ్రీ తారకేశ్వరరావు కి ఈస్టుకోస్టు రైల్వే ప్రశంస






25-1-2024 నాడు విశాఖపట్నం రైల్వే గ్రౌండ్స్ లో జరిగిన ఒక కార్యక్రమంలో 20-1-2024 నుండి 24-1-2024 వరకు జరిగిన 4వ డి.ఆర్.ఎం కప్ టెన్నిస్ టోర్నమెంట్ లో పాలు పంచుకున్నందుకు విశిష్ట ప్రశంసాపత్రం, మెమెంటోను ఈస్టుకోస్టు రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ ద్వారా అందుకున్నారు, రైల్వే ఉద్యోగి అయిన శ్రీ డబ్బీరు తారకేశ్వరరావు.

## శ్రీ నాగేశ్వరరావు కి సన్మానాలు





హైదరాబాద్ నగరం, మణికొండలో నివాసం ఉంటున్న ప్రముఖ బాల్ పెన్ చిత్రకారులు, సీనియర్ చిత్రకళ కళాకారులు, శ్రీ బాతుల బాబి గారి చేతుల మీదుగా 17.2.2024 శనివారం నాడు మధ్యాహ్నం మూడు గంటలకు బాబ్ది స్వగృహములో, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సినీ సంగీత మరియు చిత్ర కళాదర్శకులు, శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు గారికి 934వ సన్మానాన్ని ఘనంగా చేశారు. చిత్రకారుడు గా కళాదర్శకునుగా కార్టూనిస్టుగా మణిపాత్రుని సేవలు అమోఘమనని శ్రీ బాబ్ది కొనియాడారు.

అలాగే హైదరాబాద్ కాసుల చిత్రకళ అకాడమీలో, 171 వరల్డ్ రికార్డులు సాధించిన శ్రీపతి కాసుల పద్మావతి చేతుల మీదగా మణిపాత్రుని నాగేశ్వరరావు గారికి 935వ సన్మానం ఘనంగా జరిగింది. చిత్రకళలోని, సినీకళా దర్శకత్వంలో నాగేశ్వరరావు ప్రతిభను ఆమె కొనియాడారు. ఈకార్యక్రమంలో శ్రీ లక్ష్మీకాంత్, సినీ మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ ఆదిత్య రామ్ పాల్గొన్నారు.

## శ్రీ డీ.వీ.ఆర్ మూర్తికి ఎల్.ఐ.సీ అచీవర్స్ అవార్డు

24-1-2024న హైదరాబాద్ లోని పార్క్ హయత్ హోటల్ లో జరిగిన కార్యక్రమంలో ఎల్.ఐ.సీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ మేనేజర్ శ్రీ డబ్బీరు వెంకట రమణమూర్తికి ఎల్.ఐ.సీ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్, ఎల్.ఐ.సీ అచీవర్స్ అవార్డును ప్రదానం చేశారు. (ఫోటోలో కుడివైపు నుంచి నాలుగవవారు)



## ఎం.బి.బి.ఎస్ పట్టా అందుకున్న బగ్గాం శ్రీసిరి

25.02.2024 న విజయనగరంలో మహారాజా మెడికల్ కాలేజీ (MIMS-VZM) లో జరిగిన కాన్వోకేషన్ ఫంక్షన్ లో ఎం.బి.బి.ఎస్ డాక్టర్ పట్టా అందుకున్న మన శిష్టకరణ విద్యార్ధిని డాక్టర్ బగ్గాం శ్రీసిరి (విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీ బగ్గాం శ్రీనివాసరావు కుమార్తె). వీరికి అభినందనలు తెలియజేద్దాం.



# బహిరంగ వేదిక

## ప్రేమంటే ఏమిటంటే...?

ఫిబ్రవరి నెల వచ్చిందంటే కుర్రకారుహడావుడి అంతా ఇంతా కాదు. నా హృదయంనిండా నువ్వే... హృదయాన్ని నీకు ఇచ్చేశాను.. అంటూ ప్రేమించిన వారికి బహుమతులుఇస్తూ ఉంటారు. వారిని ఇంప్రెస్ చేయడానికి ట్రై చేస్తూ ఉంటారు. ఐతే అసలు ప్రేమంటే ఏమిటీ?.. అని చాలా మందికి తెలియదు. దీనిగురించి సైకాలజీ ఏం చెప్పంది అనేది ఈవ్యాసంలో తెలుసుకుందామా...

**తొలివలపే తీయనిది...**

తొలిప్రేమ జ్ఞాపకాలు అంత త్వరగా వీడిపోవు. జీవితంలో ముందుకు వెళ్తున్నా గుర్తుకువస్తూనే ఉంటాయి. దీని వెనుక కారణం ఏమై ఉంటుందని సైకాలజిస్ట్ జఫర్సన్ సింగర్ పరిశీలించారు. తొలిప్రేమ మెదడులోని సెన్సరీ భాగాలపై ప్రగాఢ ముద్ర వేస్తుందని కనిపెట్టారు. మనిషి జీవితంలో 14 నుంచి 25 సంవత్సరాల వయస్సు మధ్య జ్ఞాపకాలు బలంగా ముద్ర వేస్తాయి అని తన పరిశోధనలో తేల్చారు. ఆ వయసులో కలిగే అన్ని రకాల తొలి అనుభవాలు అలా గుర్తుండి పోతాయని కనిపెట్టారు. అందుకనే తొలిసారి కారు నడపడం, తొలిసారి కాలేజీకి వెళ్లడం, తొలిసారి ప్రేమలో పడటం, ఇలాంటి అనుభవాలు జీవితాంతం గుర్తుంటాయి. తొలి ప్రేమలో ఉన్నప్పుడు మనకు ఎమోషనల్‌గా కనెక్ట్ అయిన పాట విన్నప్పుడు, ప్రియుడు లేదా ప్రియురాలు ఫోటో చూసినప్పుడు, ప్రేమ హార్మోన్లు ఆజ్ఞాపకాలను గుర్తు చేస్తాయని సైకాలజిస్టు సింగర్ తన పరిశోధనల ద్వారా నిర్ధారించారు. తొలి బ్రేక్ అప్ నుంచి 3 నెలల్లో కోలుకునిముందుకు వెళ్లినా, ఆ జ్ఞాపకాలు అలా ఉండిపోతాయని తెలుస్తుంది. తొలిప్రేమ అనుభవం తర్వాతి జీవితంలో మనం బంధాలను ఎలా ఏర్పరచుకుంటాం అనే విషయం పై ప్రభావం చూపుతుందని కపుల్ థెరపిస్ట్ నీలో దరదస్తి తేల్చారు.

**ప్రేమ రసాయన చర్యల గడబిడ ..**

పేమ, హృదయానికి చాలా దగ్గర సంబంధం వుందని అందరూ అనుకొంటారు. ఈ అంశం మీద కవులు సినీ రచయితలు పుంఖానుపుంఖాలుగా రాసేశారు. అందరూ నమ్మేశారు. హృదయాన్ని లవ్ సింబల్‌గా మార్చేశారు. అసలు నిజం ఏంటంటే ప్రేమలోపడటానికి కానీ, ఆ ఫీలింగ్ కొనసాగించడంలోగాని హృదయానికి ఏమాత్రం సంబంధంలేదని పరిశోధనలు తెలుపుతున్నాయి. మెదడులో జరిగే కొన్ని రసాయన చర్యల ఫలితమే (ప్రేమ అనే ఫీలింగ్ అని అనేక పరిశోధనల సారాంశం. ప్రియుడు లేదా ప్రియురాలు ఎదురుపడినప్పుడు కలిగే ఫీలింగ్స్‌కి మెదడు ప్రతిస్పందనలే మూలం. ఇష్టమైన వారిని చూడగానే మీ కళ్లు ఎందుకు మెరుస్తాయి... గుండె ఎందుకు పరుగులు తీస్తుంది... వారు పక్కనుంటే ప్రపంచం చుట్టొచ్చిన ఫీలింగ్ ఎందుకు కలుగుతుంది... అని ఎప్పుడైనా అలోచించారా?... హార్వర్డ్ మెడికల్ స్కూల్ శాస్త్రవేత్తలు మాత్రం ఆలోచించారు. ప్రేమ అనే ఫీలింగ్ కలిగినప్పుడు మెదడులో ఏం జరుగుతుందనే దానిపై పరిశోధనలు చేశారు. మెదడులో విడుదలయ్యే కొన్ని రసాయనాల ఫలితమే ప్రేమ అని తేల్చి చెప్పారు.

ప్రియురాలితో చూపు కలవగానే మెదడులో ఫినెల్ తలామిన్ అనే రసాయనం విడుదలవుతుంది. అరచేతుల్లో చెమట పట్టడం, మోకాలు వణకడం ఈ హార్మోన్ ప్రభావమే. ఈ లవ్ మాలిక్యూల్ కొద్ది మోతాదులో చాక్లెట్లు ఉంటుంది. అందుకనే వేలంటైన్ రోజు చాక్లెట్లు అమ్మకాలు ఊపందుకుంటాయి. ఒక మనిషి పై వ్యామోహం కలగడానికి మెదడు విడుదల చేసే అడ్రినలిన్, డోపమైన్, నారెఫీనెప్రిన్ హార్మోన్లే కారణం. నచ్చినవారిని చూడగానే శరీరంలో ఈ హార్మోన్లు విడుదలై అనేక స్పందనలు కలిగిస్తాయి. అందుకే ప్రేమికులు గంటల కొద్దీ కబుర్లు చెప్పుకుంటారు. ప్రపంచాన్ని మర్చిపోతారు. ఈ దశలో వీరిలో ఆక్సీటోసిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. దీని ప్రభావంతో ఒకరిని ఒకరు టచ్ చేయాలని, హగ్ చేసుకోవాలని అనిపిస్తుంది. ఈ హార్మోన్ల ప్రభావం 3 నెలల నుంచి 18 నెలల వరకూ ఉంటుంది. ఆ తర్వాత కూడా ప్రేమ ప్రయాణం దీర్ఘ కాలం కొనసాగితే వాసోప్రెస్సిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. ఇది ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటానికి దోహదపడుతుంది.

**ప్రేమకథ -3.. ప్రేమ ఏడు రంగుల వాన...**

నేటి యువత ప్రేమ అని అనుకుంటున్నది ప్రేమ కాదు. కేవలం వ్యామోహం మాత్రమే. నిజమైన ప్రేమ అంటే ఏమిటో సైకాలజిస్ట్ స్టర్న్‌బెర్గ్ తన త్రిముఖ ప్రేమ సిద్ధాంతంలో వివరించారు. ఇంద్రధనస్సులో ఏడు రంగులు ఉన్నట్లే ప్రేమకు మౌలికాంశాలు అయిన సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధత కలయికలతో 7 రకాల ప్రేమలు పుడతాయని ఆయన వివరించారు. లైకింగ్, ఇన్ ఫ్యాట్, లవ్, ఎంప్టీ లవ్, రొమాంటిక్ లవ్, కంపానియట్ లవ్, ఫటస్ లవ్, కంజుమేటివ్ లవ్ అని ఏడు రకాల ప్రేమలు ఉంటాయని వివరించారు. వీటన్నిటిలోనూ కంజుమెట్ లవ్ అనేది అతి ముఖ్యమైనది. నేటి యువత రొమాంటిక్ లవ్ మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. అది పరిపూర్ణమైన ప్రేమ కాదు. సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధత కలగలిసిన ప్రేమే నిజమైనది, శాశ్వతమైనది. దాన్ని సాధించడం ఎంత కష్టమో నిలుపుకోవడం కూడా అంతే కష్టం. ప్రేమ స్వరూపాన్ని, పరిపూర్ణత్వాన్ని అర్థం చేసుకున్నవారికి అది ఒక ఎమోషన్ లా కాకుండా, మోటివేషన్ లా పనిచేస్తుంది. ప్రేమ సఫలమైనా, విఫలమైనా జీవితంలో ముందుకు తీసుకు వెళుతుంది.

**ప్రేమకథ-4.. ప్రేమ వ్యసనమే...**

ప్రేమ కూడా ఓ వ్యసనమే అని శాస్త్రవేత్తలు అంటున్నారు. కొన్ని పరిశోధనల్లో మేము ప్రేమలో ఉన్నాము అనుకున్న వారి మెదడును శాస్తవేత్తలు స్కాన్ చేసి చూస్తే వ్యసనానికి లోనైప్పుడు మెదడులో ఏ భాగం ప్రతి స్పందిస్తుందో, అదే భాగం ప్రేమలో ఉన్నప్పుడు కూడా ప్రతిస్పందిస్తుందని తెలిసింది. అందుకే ప్రేమ ఒక వ్యసనం లాగా మారుతుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఓ.సి.డి ఉన్న వారి మెదడులో ప్రతిస్పందించిన భాగాలే, ప్రేమలో ఉన్న వారికి కూడా స్పందించాయి. ఒక వ్యక్తి ప్రేమలో ఉన్నప్పుడు మెదడులో నిర్ణయాలు తీనుకునే భాగంయొక్క సామర్థ్యం తగ్గిపోయిందని శాస్త్రజ్ఞులు గుర్తించారు. అందుకనే ప్రేమికులు జీవితానికి నంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో తడబడుతూ ఉంటారని నిర్ధారించారు.

**ప్రేమ c/o. మెదడు...**

అప్పుడెప్పుడో గజినీ సినిమాలో సూర్య ఆసిన్‌లు "హృదయం ఎక్కడున్నది... హృదయం ఎక్కడున్నది... " అంటూ (ప్రేమ గీతం పాడుకుంటే అందరూ ఫిదా అయ్యారు. ప్రేమ మనిషిలో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ప్రయత్నించలేదు.



సైకాలజిస్టులు మాత్రం ఈ అంశమైన దృష్టి సారించారు. న్యూయార్క్‌లోని ఆల్బర్ట్ ఐన్బీన్ మెడికల్ కాలేజ్ కి చెందిన బినాక అస్విడో రొమాంటిక్ లవ్‌పై పరిశోధనలో భాగంగా ప్రేమ మెదడులో ఎక్కడ ఉంటుందో తెలునుకోవడానికి ప్రయత్నించారు. ప్రేమలో ఉన్న వారికి ప్రేయసి లేదా ప్రియురాలు ఫోటో చూపించినప్పుడు మెదడు లోని వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా (వీ.టి.ఏ), న్యూక్లియస్ అకమ్బన్స్, వెంట్రల్ పల్లిడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు ఉత్తేజితమయ్యాయని ఎఫ్ మ్యాగ్నెటిక్ రిసోనన్స్ ఇమేజింగ్ ద్వారా తెలుసుకున్నారు.

వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా రివార్డ్ సిస్టంలోని కీలకమైన ప్రాంతం. నూతన ప్రేమికుల్లో ఈ ప్రాంతం బాగా ఉత్తేజతమవుతుందని పరిశోధనలో తేలింది. వెంట్రల్ పల్లీడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు 20 ఏళ్ల తర్వాత కూడా ఒకరి పట్ల ఒకరికి ప్రేమ ఉండటానికి కారణమని తెలుస్తుంది. వెంట్రల్ పల్లీడియం అటాచ్మెంట్ హార్మోన్స్‌ని రిలీజ్ చేసి బంధం నిలబడేటట్లు చేస్తుంది. దీర్ఘకాలిక ప్రేమికుల్లో రఫే న్యూక్లియస్ సెరటోనిన్ హార్మోన్ రిలీజ్ చేసి బంధంలో కుదురుకునేటట్లుగా చేస్తుంది.

మనుషుల్లో ప్రేమ భావన పెంపొందడంలో మెదడులోని రివార్డ్ సిస్టం కీలక పాత్ర పోషిస్తుందని న్యూరోసైన్ చెప్పంది. మెదడులోని హిప్పో క్యాంపస్, మీడియల్ ఇన్సుల, యాంటీరియర్ సింగ్లేట్ భాగాలు రివార్డ్ సిస్టంలో ప్రధాన పాత్ర పోషించి ప్రేమ అనే భావన వృద్ధి చెందేలా చేస్తాయని పరిశోధనలో తేలింది.

ఇదండీ సైకాలజీ పరంగా ప్రేమంటే!

*- డాక్టర్ కృష్ణ, సైకాలజిస్ట్ 9848035554*

## శిష్టకరణ పట్టభద్ర యువత కొరకు ...

డిగ్రీ పాసయిన వారందరూ ఐ.ఏ.యస్ పరీక్ష రాయడానికి అర్హులే. ప్రిలిమినరీ, మెయిన్ పరీక్ష, ఇంటర్వ్యూలుంటాయి. మన శిష్టకరణాలు ఎక్కువమంది దరఖాస్తు చేయండి. ఏమో ఎవరు తెలివైనవారో ఎవరు చెప్పగలరు? మీరే మంచి ర్యాంకు సాధించగలరేమో! ఒక ప్రయత్నంచేయండి. సివిల్స్ పరీక్ష రాస్తే, మన ఏ.పి.పి.ఎస్.సి గ్రూప్ వన్ పరీక్షలు ఈజీగా రాయచ్చు. ఆల్ ద బెస్టు.

ఈ ఒరిజినల్ లింకు క్లిక్ చేసి దరఖాస్తుచేయండి..

https://upsconline.nic.in/

*సదాశివుని లక్ష్మణరావు*

*విశాఖపట్నం, 15-2-2024*

# సంపాదకీయం

## కర్తవ్యం... భాద్యత...

సమస్త శిష్టకరణ జన బంధువులకు లేఖ హృదయపూర్వక నమస్సుమాంజలి.

ఓబీసీ కొరకు ఆఖరి సమావేశంలో చర్చించుటకు మన వారు చేసిన ప్రయత్నాలు చేసినా, ఆఖరి పార్లమెంట్ సమావేశం లో చర్చకు రాకపోయినా, ఎటువంటి నిరాశకు లోనుకాకుండా ఇదే మొమెంటుమ్ సాగిస్తూ, ఈ ఎన్నికల సమయం లో మనము ఐక్యత చూపిస్తూ, రాజకీయ నాయకుల తో సఖ్యత పాటిస్తూ, వారికి మన కుల ప్రాముఖ్యత నిలుపుకుంటూ, కొత్త పార్లమెంట్ లో తప్పక చర్చకు వచ్చి బిల్ చట్టం అయ్యేలా కృషి చేద్దాము.

కర్తవ్యం, బాధ్యత - అనే రెండు మాటలు మనకు ఒకేలా వినిపిస్తాయి. అర్థాలు ఒకేలా తోస్తాయి. వాస్తవానికి ఆ రెండూ వేరు. విధి నిర్దేశించేవి కర్తవ్యాలు. కావాలని మనిషి నెత్తికెత్తుకొనేవి బాధ్యతలు.

కాబట్టే కర్తవ్యాలకు ముగింపు (డిటాచ్మెంట్) ఉంటుంది. బాధ్యతలకు కొనసాగింపు (అటాచ్మెంట్) ఉంటుంది. వివేకవంతులు కర్తవ్యాలను పూర్తి చేస్తారు. తక్కినవారంతా జీవితాంతం బాధ్యతల్లో మునిగి తేలుతూ ఉంటారు.

పిల్లలను పెంచి పెద్ద చేయడం, సంస్కారాన్ని అలవరచడం, విద్యాబుద్ధులు నేర్పించడం వరకు తల్లిదండ్రుల కర్తవ్యం. పెరిగి పెద్దయి వారి వారి జీవితాల్లో స్థిరపడినా - ఇంకా వారి బాగోగులు తమవే అనుకోవడం ఓ బలహీనత. తాము బతికున్నంత వరకు తమదే బాధ్యత అనుకోవడం కర్తవ్యం కాదు. అదే ముగింపులేని కొనసాగింపు.

కర్తవ్యాలు సంతృప్తికి, బాధ్యతలు అశాంతికి కారణాలవుతాయి. ఆ తేడాను గుర్తించిన జీవితాలు సుఖశాంతులకు నోచుకుంటాయి.

**“సర్వ శిష్టకరణ జనబంధు సుఖినోభవంతు”**

***- జన్నుమహంతి వెంకట చంద్రబాబు***

*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## బోధించడం, ఆ తర్వాత ఆచరించడం... ఒక వాస్తవం

***వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన మన కుటుంబ సభ్యుడు నేడు తన సామాజిక కార్యకలాపాలతో మనందరికీ సుపరిచితుడు. ఆదాయాన్వేషణలో ఎల్ఐసీ ఏజెంట్గా కూడా బాధ్యతలు చేపట్టినా పాఠశాలను సొంతం చేసుకోవాలన్న అతని లక్ష్యం నెరవేర్చుకున్నారు. మన యువతకు ఆయన నేర్పిన బోధలు ఆయనకు సిద్ధాంతం కాదు, ఆయన బోధించినవి చేస్తున్నారు. 'శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్' వాట్సప్ గ్రూప్ తో కూడా గుర్తింపబడ్డారు. మీరు ఆయనను త్యాడ ప్రసాద్ గా గుర్తు పట్టారని ఆశిస్తున్నాను. ఆయనతో మాట్లాడదాం.***

***మీ విద్య, ఉద్యోగం గురించి తెలపండి.***

విజయనగరంలోని ఎస్కే డిగ్రీ కళాశాలలో బీఏ, వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి ఎంఏ (ఇంగ్లిష్), ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎంఏ (పాలిటిక్స్), ఎస్.కోటలోని వీకే కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్లో బీఈడీ చేశాను. విజయనగరంలోని గురజాడ పబ్లిక్ స్కూల్లో పదేళ్లు సామాజిక ఉపాధ్యాయుడిగా పనిచేసి చివరకు సొంతంగా పాఠశాలను ప్రారంభించాను.

**జీవితంలో మరచిపోని సంఘటన-**

2021లో కరోనా టైంలో మా యొక్క బాబుకి కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ జరగగా, ఈ కిడ్నీ అనేది నా భార్య బాబుకు ఇవ్వడం జరిగింది. ఈ ఆపరేషన్ విజయవంతంగా, భగవంతుడు దయవల్ల విజయవంతమయి, ఈరోజు బాబు ఆరోగ్యంగా ఉండటమనేది నా జీవితంలో ఒక మరపురాని సంఘటన.

***సామాజిక సేవా కార్యక్రమాలకు మీరు సగర్వంగా పేరుపొందారు. మీరు వాటి గురించి తెలుపగలరా?***

100 రక్తదాన శిబిరాలు నిర్వహించి, 57 సార్లు రక్తదానం చేశాను. జ్ఞాన విజ్ఞాన వేదిక అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లాలో సైన్స్ టాలెంట్ టెస్టులు, మూఢనమ్మకాలపై అవగాహన సదస్సులు నిర్వహించాను. అనంతరం శివపార్వతి సేవా సంఘం సభ్యుడిగా రక్త శిబిరాలు, చలివేంద్రాలు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, తుపాను బాధితులకు నిత్యావసర సరుకులు అందించడం ద్వారా నా సేవలను కొనసాగించాను. 2017లో విజయనగరంలో మదర్ థెరిస్సా సేవా సంఘం, బ్లడ్ డోనర్స్ క్లబ్ ప్రారంభించాను. 10 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ కమిటీ నేడు 25 మంది సభ్యులకు పెరిగింది. రక్తదానం, నేత్ర శిబిరాలు, క్యాన్సర్ శిబిరాలు, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలకు భోజనం, నిత్యావసర సరుకుల సరఫరా, గిరిజనులకు శీతాకాలపు దుప్పట్లు, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక సహాయం, కరోనా సమయంలో 25 మంది ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు నిత్యావసర సరుకుల సరఫరా, మహిళా దినోత్సవం ఉపాధ్యాయ దినోత్సవం, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వంటి సామాజిక కార్యక్రమాలు ఇంకా అనేక ఇతర కార్యకలాపాలు చేస్తున్నాం.

***దయచేసి మన శిష్టకరణాలకు సేవల గురించి కూడా పంచుకోండి***

2010 నుంచి విజయనగరం పట్టణ శాఖ సభ్యుడిగా, నేడు ప్రధాన కార్యదర్శిగా కార్తీక వన సమారాధన నిర్వహించడం, పేద శిష్టకరణ్లకు నిత్యావసరాలు, బట్టల పంపిణీ, నిరుపేద మహిళలకు ఉపాధి కల్పించడం, పేద విద్యార్థులకు బహుమతులు వంటి



**త్యాడ ప్రసాద్**

| | | |
|---|---|---|
| **తండ్రి** | : | శ్రీ త్యాడ వేణుగోపాలం (రిటైర్డ్ టీచర్) |
| **తల్లి** | : | శ్రీమతి త్యాడ పుష్ప కుమారి |
| **భార్య** | : | శ్రీమతి శ్రావణి, తెలుగు పండిట్ |
| **కుమార్తె** | : | చి. సాయి కీర్తన (10వ తరగతి) |
| **కుమారుడు** | : | చి. సాయి తనీష్ (8వ తరగతి) |
| **స్వస్థలం** | : | జగ్గాపురం, గంట్యాడ (ఎం), విజయనగరం (జిల్లా) |
| **ప్రస్తుతం నివాసం** | : | కోయినగర్, అయ్యన్నపేట జంక్షన్, విజయనగరం |

ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వాట్సప్ గ్రూప్ లో క్రియాశీల సభ్యుడిగా " శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్" ఉత్తరాంధ్ర జిల్లాల్లోని 15 మంది నిరుపేదలకు ఉపాధి కల్పించి ఆర్థిక సహాయం అందించింది. గ్రూప్ అడ్మిన్ శ్రీమతి సంజుక్త ప్రసాద్ అన్ని కార్యక్రమాల్లోనూ సమానంగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటివరకు 10 మంది పేదశిష్టకరణ బంధువులకు ఉపాధి, ఆర్థిక, సహకారం అందిస్తూ, అనారోగ్యంతో ఉన్న మన బంధువులకు ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

***దయచేసి మన కమ్యూనిటీకి మీ సందేశం.***

ఉన్నత పదవుల్లో ఉన్న మన కమ్యూనిటీ సభ్యులు మన అట్టడుగు స్థాయి బంధువులకు సహాయం చేయాలి. అలాగే, మన పిల్లలకు పరోపకారాన్ని బోధించండి, ఇది మన మధ్య బంధాలను పెంపొందించడానికి సహాయపడుతుంది. యువతకు సాయం చేయాలి, తద్వారా వారు మా సంఘాలను కొత్త ఉత్సాహంతో నడిపిస్తారు.

***త్యాడ ప్రసాద్ గారు సామాజిక కార్యక్రమాలతో పాటు వృత్తిలో విజయం సాధించినందుకు తన తల్లిదండ్రులకు, తన భార్యకు క్రెడిట్ ఇస్తారు. తోటి శిష్టకరణాలు, బడిపిల్లల తల్లిదండ్రులకు కూడా క్రెడిట్ ఇస్తారు. "శిష్టకరణ లేఖ" యొక్క సాధారణ పాఠకుడిగా, అతను డిజిటల్ కమ్యూనికేషన్ ఆలోచనకు మరియు దాని నిరంతర విడుదలలకు తన ప్రశంసలను ఇస్తారు, అది కూడా డాట్ పై సకాలంలో. అతని భవిష్యత్ ప్రయత్నాలన్నింటికీ లేఖ శుభాకాంక్షలు తెలియజేస్తుంది.***

*-- ముఖాముఖీ: జన్నుమహంతి వెంకట చంద్ర బాబు*

*-- సంకలనం: మంత్రి నరసింహారావు*

# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణ బంధువులకు చీరలు పంపిణీ

ఏపీ శిష్టకరణ సంఘం, మహిళా విభాగం అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ నివాసంలో శిష్టకరణ బంధువుల్లో కొందరు పేదలకు చీరలు పంపిణీ చేశారు. రాష్ట్ర సంఘం అసోసియేటు ప్రెసిడెంట్ లయన్ డొంకాడ అనిల్ కుమార్, ప్రశాంతి పట్నాయక్ సౌజన్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, సీనియర్ నాయకులు శివ మాస్టారు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అందిస్తున్న ఇతోధిక సేవలను కొనియాడారు. ప్రశాంతి పట్నాయక్ ప్రసంగిస్తూ శిష్టకరణ కులంలో మహిళల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామన్నారు. డొంకాడ అనిల్ కుమార్ మాట్లాడుతూ పరస్పర సహకారంతో కుల సభ్యులు ఎదగాలన్నారు. కార్యక్రమంలో శిష్టకరణ యువత ఆధ్వర్యంలో నాలుగేళ్లలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలు, దృశ్యాలతో కూడిన ప్రత్యేక సంచికను తొలిసారిగా ఆవిష్కరించారు. అతిథులకి సన్మాన సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ యువత అధ్యక్షులు మానాపురం సురేష్, పీ.ఎం పాలెం శిష్టకరణాల సేవా సంఘం ఉపాధ్యక్షురాలు లయన్ డొంకాడ వసంత, ప్రధాన కార్యదర్శి మండవకురిటి లక్ష్మి, రమేష్ బాబు, బానూరి శ్రీనివాస్ రావుగారు, వై.ఎస్.ఆర్.సి.పి పద్మనాభం మండల అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, జెడ్.పి.టి.సి సురప్పడు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు బింగి హరి కిరణ్ రెడ్డి, మానాపురం శివ సాయి కుమార్, మున్సిపల్ స్కూల్ జి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య వాకర్స్ క్లబ్ అన్న ప్రసాద వితరణ

16-2-2024 నాడు అరసవల్లి పట్టణంలో శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి ని పురస్కరించుకొని ఆదిత్య వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, మన శిష్టకరణ ప్రముఖులు, ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణం సంఘం అధ్యక్షులు అయిన శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, మరియు క్లబ్ సభ్యులు, కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తులకు పులిహోర, మజ్జిగ, ఉసిరి కాయలు, మంచినీటి ప్యాకెటల్‌ను, సుమారు 5000 మంది భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత అయిన అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండి అందరికీ మంచి జరగాలని కోరారు .వీరికి అభినందనలు తెలియజేద్దాం.







## ఐ.ఎన్.ఎస్ డేగ కు 400 మొక్కలు పంపిణి

సేవా కార్యక్రమాలల్లో భాగంగా 5వ విడతగా, ఐ.ఎన్.ఎస్ డేగ వారికి, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్లాంటేషన్ డ్రైవ్ కోసం, కొత్తగా తమిళనాడు నుండి విశాఖపట్నంకి వచ్చిన ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ ఇంచార్జి ఆఫీసర్ శ్రీ కమరన్ గారి కోరిక మేరకు, తమ నర్సరి నుండి 400 మొక్కలు ఇవ్వడం జరిగిందని శ్రీమతి కీర్తి పట్నాయక్ ప్రకటించారు.



## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, త్యాడ ప్రసాద్ పట్నాయక్ సుమారు 5000/- రూపాయలు విలువచేసే కాంపిటేటివ్ పుస్తకాలను, బాలాజీ జంక్షన్లో ఉన్న నవ్యాంధ్ర ప్రజాగ్రంథాలయనికి అందజేశారు. ఈ సందర్భంగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎ. ఆనంద్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రూప్ 1 & 2, జూనియర్ కాలేజి లెక్చరర్స్, డిగ్రీ కాలేజీ లెక్చరర్స్, టెట్, డీఎస్సీ మొదలగు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నోటిఫికేషన్లు విడుదల చేయడంతో, పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయానికి ప్రసాద్ పట్నాయక్ పుస్తకాలు వితరణ చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పేదలకు ఉపయోగపడే ఇటువంటి గ్రంథాలయానికి ప్రసాద్ పట్నాయక్ లాంటి దాతలు సహకరిస్తే, ఉద్యోగ అవకాశాల కోసం పోటీపడే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా "నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయ" వ్యవస్థాపకులు శ్రీ పి. షణ్ముఖరావు, శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ ని మెమెంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయం కార్యదర్శి ఇ.ఎస్.ఎన్.రాజు, మదర్ తెరిసా సేవా సంఘ సభ్యులు ఝాన్సీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ఆలంబన క్షేత్రం

## వికలాంగుల ఆశ్రమపాఠశాల వ్యవస్థాపకులు శ్రీ తిరుపతిరావుకు శ్రీ నారా లోకేశ్ ప్రశంస



అచ్యుతాపురంలోని ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల, విశాఖపట్నం జిల్లా వ్యవస్థాపకులయిన మన శిష్టకరణం ప్రముఖులు శ్రీ పొట్నూరు సత్య తిరుపతిరావు పట్నాయక్ (పి యస్ టి పట్నాయక్) గారిని ఇటీవల కలిసి వికలాంగులకు వారు చేస్తున్న నిస్వార్ధసేవలను మెచ్చుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ నారా లోకేశ్ బాబు గారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం. వీరు గతనెల 14-1-2024 నాడు అనకాపల్లిలో డా. కొణతాల రామలింగస్వామి అవార్డును శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారి చేతుల మీదుగా అందుకొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ 24 వ సేవాకార్యక్రమం ముగింపు

శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ తమ 24 వ సేవా కార్యక్రమానికి దాతలు ఇచ్చిన ₹71,000/- కార్యక్రమ లబ్ధిదారుడు శ్రీ బగ్గాం రాజేష్ కుమార్గారికి వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం నెలకు ₹7,100/- చొప్పున 10 నెలలకు సరిపడు పోస్ట్ డేటెడ్ చెక్కులను 11 ఫిబ్రవరి 2024 న అందచేయడం జరిగింది. శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సంస్థ ఇంకా పెద్ద పెద్ద కార్యక్రమాలతో అట్టడుగు బంధువులకు అండగా ఉంటామని సమన్వయ కర్త శ్రీ అనంత ప్రసాద్ తెలియచేస్తూ, సహాయం అందచేస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.





## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN
PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg (Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

**సంప్రదించండి : 8074800939**


## కంప్యూటర్ విద్య కొరకు లాప్టాప్ బహుకరణ

ఫ్యూచర్ క్లౌడ్ కన్సల్టింగ్ అధినేత, మన శిష్టకరణ యువ వ్యాపారవేత్త శ్రీ బలివాడ ప్రభు, స్థానిక శాంత కళ్యాణ అనురాగ నిలయం లో బీఎస్సీ కంప్యూటర్స్ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు 40,000 విలువ గల లాప్టాప్ ను అందచేశారు. వాకర్స్ గవర్నర్ శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు అధ్వర్యంలో 12-2-2024 నాడు జరిగిన ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ శ్రీ బలివాడ ప్రశాంత్, ఫ్యూచర్ క్లౌడ్ కన్సల్టింగ్ డైరెక్టర్ శ్రీ బలివాడ త్రినాథ రావు (రిటైర్డు ఇండియన్ బ్యాంకు ఉన్నతాధికారి), ప్రభుత్వ వైద్య కళాశాల పరిపాలన అధికారి శ్రీ మనోజ్, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ పోలుమహంతి జగన్ మోహనరావు, నిక్కు అప్పన్న, లలిత, అమర్ గార్లు తదితరులు పాల్గొన్నారు. వీరికి అభినందనలు.



# సౌభ్రాతృత్వ పుట – ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## ఈ.సీ/ఎ.ఐ.ఎస్.కె.ఎ సమావేశం ముఖ్యాంశాలు

2024 ఫిబ్రవరి 4న ఆన్లైన్లో సమావేశం జరిగింది.

1. 8 రాష్ట్రాల నుంచి 22 మంది ఈసీ సభ్యులు (విదేశాల నుంచి ఒకరు సహా) హాజరయ్యారు.

2. మునుపటి సమావేశాల మినిట్స్ ధృవీకరించబడ్డాయి.

3. 2023 నవంబరు 13న విజయవాడలో కోశాధికారి శ్రీ గుమ్మా ఉమాశంకర్ ఆకస్మిక మృతికి సంతాపం తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

4. ఎ.ఐ.ఎస్.కె.ఎ, ఎస్.ఎస్.ఎస్ నూతన కోశాధికారిగా ఎన్.మహేశ్వర్ పట్నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

5. ఓబీసీ హోదా సాధనకు అన్ని కమ్యూనిటీ కార్యక్రమాలు, కృషిని అధ్యక్షులు పునరుద్ఘాటించారు.

6. డాక్టర్ చౌదరి ప్రసాద్ ను ఎ.ఐ.ఎస్.కె.ఎ, ఎస్.ఎస్.ఎస్ అదనపు ప్రధాన కార్యదర్శిగా నామినేట్ చేశారు.

7. 2025లో ఎ.ఐ.ఎస్.కె.ఎ శతాబ్ది ఉత్సవాలు జరపాలని నిర్ణయం.

8. ఎ.ఐ.ఎస్.కె.ఎ ఉపాధ్యక్షులు మరియు ఎ.పి.ఎస్.కె.ఎ అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు నాయకత్వంలో శతజయంతి ఉత్సవాలకు నలుగురు సీనియర్ సభ్యులతో పాలకమండలిని ఏర్పాటు చేశారు.




9. 2025లో ఎ.ఐ.ఎస్.కె.ఎ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు 10 మంది సభ్యులతో పాటు ముగ్గురు ప్రత్యేక ఆహ్వానితులతో వర్కింగ్ కమిటీని ప్రకటించారు. (1) ఆర్థిక స్థితి మరియు (2) సంస్థాగత విషయాలను సమీక్షించడానికి మరో రెండు కమిటీలను ప్రకటించారు.

10. 2022-23, 2023-24 సంవత్సరాలకు గాను ఎ.ఐ.ఎస్.కె.ఎ, ఎస్.ఎస్.ఎస్ యొక్క అన్‌అడిటెడ్ అకౌంట్స్ ను అడ్మిన్ సెక్రటరీ శ్రీ బర్లి విజయ కుమార్ సమర్పించారు.

*- ఆర్తి పట్నాయక్, చౌదరి ప్రసాద్*

## ఎ.ఐ.ఎస్.కె.ఎ లో పదోన్నతలు

జూమ్ వేదికగా 4-2-2024న జరిగిన ఈసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఎ.ఐ.ఎస్.కె.ఎ / ఎస్.ఎస్.ఎస్. పదోన్నతి పొందిన మన జాతీయ నాయకులకు హృదయపూర్వక అభినందనలు.



ఛత్తీస్ గఢ్ కు చెందిన ఎ.ఐ.ఎస్.కె.ఎ ప్రస్తుత సంయుక్త కార్యదర్శి శ్రీ మహేశ్వర్ నాగుమంత్రిని ఇప్పుడు అసోసియేషన్ కోశాధికారిగా నామినేట్ చేయడం జరిగింది.



బెంగళూరుకు చెందిన ప్రస్తుత ఉపాధ్యక్షులు డాక్టర్ చౌదరి ప్రసాద్ ఇప్పుడు అసోసియేషన్ అదనపు ప్రధాన కార్యదర్శిగా (కొత్త పదవి సృష్టించబడింది) నామినేట్ చేయబడ్డారు.

# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## శ్రీ వెంకయ్య నాయుడు కు అభినందనలు



30-1-2024 నాడు హైదరాబాదులోని వారి నివాసంలో గౌరవ మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడుగారిని మర్యాదపూర్వకంగా కలిసి 2024 సం.లో వారికి పద్మవిభూషణ్ అవార్డును ప్రదానం చేస్తున్నందుకు హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేసిన బి.జె.పి ఓ.బి.సి మోర్చా రాష్ట్ర కోశాధికారి అయిన శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ మరియు ఇతర బిజేపి నాయకులు. వీరికి అభినందనలు.



## శ్రీ రాజా సింగ్ కు ఓబీసీ వినతిపత్రం

హైదరాబాదులో గౌరవ ఎం.ఎల్.ఏశ్రీ టి. రాజాసింగ్ గని కలిసి తెలంగాణా శిష్టకరణాలను ఓబిసిలో చేర్పించమని వినతిపత్రం అందించిన తెలంగాణా రాష్ట్ర శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ త్రినాధస్వామి మరియు కార్యవర్గసభ్యులు. శ్రీ లక్ష్మీనారాయణ వినతిపత్రాన్ని అందుకుని సానుకూలంగా స్పందించిన యమ్ యల్ శ్రీ రాజా సింగ్.

ఈ సందర్భంగా హైదరాబాదు విచ్చేసిన శ్రీ శక్తిపీఠం కాళీమాతా మహరాజ్ శ్రీ గౌర్ సాహెబ్ (అమరావతి, మహారాష్ట్ర) గారిని దర్శించుకుని వారి ఆశీస్సులను అందుకున్నారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం. శిష్టకరణ ఓబిసిగురించి ఎవరి స్థాయిలో వారు ప్రయత్నాలు చేస్తుండడం ముదావహం. వీరి ప్రయత్నాలన్నీ సత్ఫలితాలనివ్వాలని కోరుకుంటున్నాము.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## విజయనగరం సంఘం నూతన ప్రధాన కార్యదర్శి ఎన్నిక



16.2.24 శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు విజయనగరం పట్టణ శిష్టకరణ సంఘం కార్యవర్గ సమావేశం జరిపి ప్రధాన కార్యదర్శి పదవి కి శ్రీ త్యాడ ప్రసాద్ ఇచ్చిన రాజీనామా పై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. కొత్త ప్రధాన కార్యదర్శిగా శ్రీ రాజమహంతి రవికుమార్ (రిటైర్డ్ డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసర్) వారిని ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ విషయము సోదర బంధువులందరికీ తెలియపరుస్తూ ఉన్నాం.

*- కంటిమహంతి మురహరి సంజీవరావు, అధ్యక్షులు*
*విజయనగరం పట్టణ శిష్టకరణ సంఘం.*

## జనదీపిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి పట్టణం లో జనదీపిక క్యాలెండర్ ను స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పల నాయుడు చేతుల మీదుగా వై.ఎస్.ఆర్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జనదీపిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. శంబంగి మాట్లాడుతూ స్వచ్ఛమైన శనిజాయితీగల వార్తలను జనదీపిక పత్రికద్వారా ప్రజలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి, మున్సిపల్ చైర్మన్ సావు మురళీకృష్ణ, ఎమ్మెల్యే తనయుడు శంబంగి శ్రీకాంత్, వార్డ్ కౌన్సిలర్ పాలవలస ఉమ, 80వ వార్డు ఇంచార్జ్ మనోజ్, పార్టీ నాయకులు సత్యం గోపి, జగన్, బొబ్బిలి నియోజకవర్గ జనదీపిక రిపోర్టర్ కురమాన రామకృష్ణ, ఇన్నార్ట్ పి.ఎస్.ఎస్.ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ధర్మాన ప్రసాద రావుని కలిసిన శిష్టకరణ నాయకులు



2024-2-22 గురువారంనాడు గౌరవ మంత్రివర్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు గారిని శిష్టకరణ సంఘం నాయకులు శ్రీకాకుళంలో గలవారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్నందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, సంఘం గౌరవ సలహాదారు పి. జగన్మోహన రావు, జిల్లా సంఘం అధ్యక్షులు డబ్బీరు శ్రీనివాసరావు (వాసు), జిల్లా సంఘ నాయకుడు సదాశివుని రాంబాబు తోపాటు పట్టణ సంఘం అధ్యక్షులు బెహరా రామచంద్రరావు, సహాధ్యక్షులు గోకుల్ విజయ్, ఉపాధ్యాక్షులు పెదపెంకి శ్రీరామ్ కుమార్, కోశాధికారి కల్లేపల్లి వెంకటేశ్వరరావు గౌరవ సలహాదారు ఎస్.వి.డి. మురళి. సహాయ కార్యదర్శిలు డబ్బీరు వెంకట్రావు, కల్లేపల్లి లాల్ ప్రసాద్ తదితర శిష్టకరణ ప్రముఖులు పాల్గొన్నారు.

## బెస్ట్ పార్లమెంటేరియన్ రామ్మోహన్ నాయుడు ను కలిసిన శిష్టకరణ నాయకులు



భారత్ పార్లమెంటులో బెస్ట్ పార్లమెంటేరియన్ గా ఇటీవల గుర్తింపు లభించిన ఎం.పీ. కింజరాపు రామ్మోహన్ నాయుడు ను శిష్టకరణ సంఘం నాయకులు శ్రీకాకుళంలో గల ఎం.పీ. క్యాంపు కార్యాలయం చేరుకొని, దుశ్శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, సంఘం గౌరవ సలహాదారు పి. జగన్మోహన రావు, జిల్లా సంఘం అధ్యక్షులు డబ్బీరు శ్రీనివాసరావు (వాసు) ఎం.పీ. ని అభినందిస్తూ నిరంతర కృషితో తండ్రిని మించిన తనయుడుగా యావత్తు భారతదేశంలో పేరుగాంచి, శ్రీకాకుళం జిల్లాకే వన్నె తెచ్చారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎం.పీ. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ శిష్టకరణ సామాజికవర్గ ప్రజలు క్రమశిక్షణ గలవారని, ఎల్లవేళలా అలాంటి వారికి అండగా నిలవడం తన కర్తవ్యమన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ నాయకుడు సదాశివుని రాంబాబు తోపాటు పట్టణ సంఘం అధ్యక్షులు బెహరా రామచంద్రరావు, సహాధ్యక్షులు గోకుల్ విజయ్, ఉపాధ్యాక్షులు పెదపెంకి శ్రీరామ్ కుమార్, కోశాధికారి కల్లేపల్లి వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారు ఎస్.వి.డి. మురళి సహాయ కార్యదర్శిలు, డబ్బీరు వెంకట్రావు, కల్లేపల్లి లాల్ ప్రసాద్ తదితర శిష్టకరణ ప్రముఖులు పాల్గొన్నారు.

## బీ.వీ.ఆర్ రిసార్ట్స్, సాలిహుండం

శ్రీకాకుళం జిల్లాలోని ప్రసిద్ధ బౌద్ధ పర్యాటక ప్రదేశం సాలిహుండంలో అత్యాధునిక బీ.వీ.ఆర్ రిసార్ట్స్ (శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పక్కన) ఏర్పాటు చేసినందుకు శ్రీ బలివాడ శివప్రసాద్ గారికి అభినందనలు. ఇది చాలా మంచి రెస్టారెంట్ మరియు ఫంక్షన్ హాల్ (వివాహాలు మొదలైన వాటికి సహేతుకమైన అద్దె రూ. 50,000/- మరియు ఎసి గదులు రోజుకు సుమారు రూ. 2000/- అద్దె). జిల్లా ప్రధాన కార్యాలయం శ్రీకాకుళం నుండి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ బౌద్ధ పర్యాటక ప్రదేశం సాలిహుండం గ్రామాన్ని సందర్శించాలనుకునే వారు 9440214789 కు సంప్రదించవచ్చు.







## ఆదిత్య వాకర్స్ క్లబ్ వారి 21 వ వార్షికోత్సవం



0-1-2024 నాడు శ్రీకాకుళం పట్టణంలోని పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదిత్య వాకర్స్ క్లబ్ వారి 21 వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ కార్యవర్గంతోపాటు మన శిష్టకరణ ప్రముఖులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంఘం అధ్యక్షులు, వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు హాజరయినారు. ముఖ్య అతిథిగా జిల్లా వైద్య శాఖ అధికారిణి శ్రీమతి బొడ్డేపల్లి మీనాక్షి హాజరయి నడక ప్రాముఖ్యత, ఆరోగ్య విషయంగా కలిగే లాభాలను వివరించారు. తదనంతరం ఆమెను శ్రీమతి పోలుమహంతి సాయిసుజాత మరియు పోలుమహంతి ఉమామహేశ్వరరావు దంపతులు దుశ్శాలువతో సత్కరించారు. ఆదిత్య వాకర్స్ క్లబ్ సభ్యులందరూ హాజరయినారు. వాకర్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నందుకు వీరికి అభినందనలు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## రాజకీయ రంగంలో శిష్టకరణంలు



1) రాజమండ్రి అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. రాజమండ్రి నియోజకవర్గంలోని శిష్ట కరణ కుటుంబ సభ్యుల ఇంటింటికి తిరగడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన రాజమండ్రి శాసన సభ్యులు శ్రీమతి ఆదిరెడ్డి భవానిగారికి, ఇంచార్జ్ ఆది రెడ్డి వాసుగారికి, శేఖరమంత్రి శ్రీనివాసరావుగారికి, దీప్తి మంత్రి ప్రకాష్గారికి, పేరుమహంతి సత్యనారాయణగారికి, రౌతుల వీరభద్రరావుగారికి, రౌతుల హనుమంతరావుగారికి, కుమార్గారికి, గణేష్గారికి మొదలగు సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, అక్కుమహంతి రాజా, కన్వీనర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం శిష్టకరణ సాధికార సమితి & కార్యవర్గం, అమరావతి.



2) 12-2-2024 సోమవారం నాడు విశాఖపట్నం అధికారిక పర్యటనగా విచ్చేసిన గౌరవ కేంద్ర మంత్రివర్యులు (నైపుణ్య అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్ మరియు ఐటి శాఖ సహాయమంత్రి) శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ గారిని బీచ్ రోడ్డులోగల పోర్టుఆడిటోరియమ్ సాగర్ మాల ప్రాంగణంలో స్వాగతం తెలిపిన మన శిష్టకరణ బిజెపి నాయకురాలు విశాఖపట్నానికి చెందిన శ్రీమతి కూరాడ పావని.



3) గావ్ ఛలో, పల్లెకు పోదాం బిజేపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో వెల్లంకి గ్రామం లో బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో, పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు.



4) భారతీయ జనతా పార్టీ సీనియర్ మరియు సెంట్రల్ ఐ.టి. మినిస్టర్ గారు, గౌరవనీయులు రాజ్యసభ సభ్యులు శ్రీ జి.వి.ఎల్.యన్ గారు చేతులమీదుగా వికలాంగులకు ఉచిత వీల్ చైర్ లు విశాఖ పట్నం లో అందజేయడం జరిగినది. ఇంత మంచి కార్యక్రమములో మన విశాఖ శిష్ట కరణ మహిళా సభ్యురాలు మరియు విశాఖ జిల్లా బి.జె.పి మహిళా నాయకురాలు శ్రీమతి కూరాడ పావని గారు పాల్గొనడం జరిగినది.



5) విశాఖపట్నం జిల్లా వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి గా నియమితురాలైన మన శిష్టకరణ డైనమిక్ రాజకీయ నాయకురాలు, సంఘసేవకురాలు, తగరపువలస వాస్తవ్యురాలయిన శ్రీమతి డబ్బీరు ప్రశాంతి.

6) శ్రీ పూసపాటి అశోక గజపతిరాజు మరియు విజయనగరం మాజీ శాసన సభ్యులు శ్రీమతి మీసాల గీత ని విజయనగరంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర శిష్టకరణ సాధికార సమితి కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజా. "బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా విజయనగరం నియోజవర్గం పరిధిలోని శిష్టకరణ కుల బంధువులు ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తులో టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, చంద్రబాబు గారు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వారికి వివరిస్తూ, ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా శిష్టకరణ అధ్యక్షులు ఎం.పి గౌరీశ్వరరావు గారు, విశాఖ జిల్లా తెలుగుదేశం సాధికారిక కన్వీనర్ బలివాడ సత్యారావు గారు, విజయనగరం పట్టణ శిష్టకరణ ప్రధాన కార్యదర్శి త్యాడ ప్రసాద్ గారు, త్యాడ బాలుగారు, బలివాడ రవికుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.





7) స్థానిక 42వ డివిజన్, కామాక్షినగర్ లో శ్రీ చైతన్య స్కూల్ ముందు స్పీడ్ బ్రేకర్లు వేసి, ప్రమాదాలను అరికట్టాలని విజయనగరం పట్టణ అభివృద్ధి వేదిక కన్వీనర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) కోరారు. ఈ విషయమై జాతీయ రహదారుల డివిజనల్ కార్యాలయంలో సీనియర్ సూపెరెండెంట్ రమణకు వినతిపత్రాన్ని పార్టీ నాయకులు ముదిలి శ్రీనివాసరావు తో కలిసి అందజేశారు.

## శ్రీకాకుళంలో శిష్టకరణం కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవానికి ఆహ్వానం...

గత 23 ఏళ్లుగా ఎదురు చూస్తున్న శిష్టకరణ సామాజిక భవనం, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళ కళాశాల వెనుక చాయానగర్ లోగల (శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సమీపంలో) 10 సెంట్ల స్థలంలో, మార్చి నెల మూడవ తేదీన అంటే ఆదివారం ఉదయం 9:15 గంటలకు ప్రారంభోత్సవం అత్యంత సంతోషకర వాతావరణంలో జరిపించుటకు భవన అభివృద్ధి కమిటీ నిర్ణయించింది.

ఈ భవన నిర్మాణానికి అన్నివిధాల సహకరించిన మన ఎం.పి. శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, రెవెన్యూ మంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావు, కేంద్ర మాజీ మంత్రి శ్రీమతి కిల్లి కృపారాణి, మాజీ ఎంఎల్ఏ శ్రీమతి గుండ లక్ష్మీదేవి - మాజీ మంత్రి అప్పల సూర్యనారాయణ దంపతులు, మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి ఎంవి పద్మావతి, జిల్లా కలెక్టర్ తదితర అధికారులతో పాటు ఏపి శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు, రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీ పి.జగన్మోహన్ రావు, సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ బలివాడ మల్లేశ్వర రావు, శ్రీ ఇప్పిలి జగన్నాథరావు , శ్రీకూర్మం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు , శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు శ్రీనివాస రావు (వాసు) తదితర ప్రముఖులు హాజరు కానున్నారు.

కావున శ్రీకాకుళం పరిసర ప్రాంతాలలో గల శిష్టకరణ బంధువులు, సన్నిహితులు, సంఘం నాయకులు, సభ్యులు, వారివారి కుటుంబాలతో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమమ్ లో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం....

*శ్రీకాకుళం శిష్టకరణ సామాజిక భవన అభివృద్ధి కమిటీ,*
*పట్టణ శిష్టకరణ సంఘం, శ్రీకాకుళం*

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## పదవ తరగతి విద్యార్థులకు బహుమతులు, కిట్ పంపిణీ



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం కృష్ణపట్నం లోని శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మమ్మ దేవాలయం వద్ద కరణం శిష్ట కరణం ఐక్యవేదిక మరియు ఏపీ కరణం అభ్యుదయ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో 2023- 2024 లో పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న కరణం శిష్ట కరణం విద్యార్థులకు పరీక్ష కిట్లు, గత సంవత్సరం 2022- 2023 లో పదో తరగతి లో ఎక్కువ మార్కులు సాధించిన కరణం శిష్ట కరణం విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదాని కృష్ణపట్నం పోర్ట్, అదాని ఫౌండేషన్ సీ.ఈ.ఓ రాజేష్ రంజన్ గారు పాల్గొని పదో తరగతిలో పాస్ అయిన విద్యార్థులకు అదాని కాలేజీలో సీట్లు ఇస్తామని తెలిపినారు.

అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ కరణం శిష్టకరణం విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని వచ్చే సంవత్సరం కూడా ఈ విధంగానే బహుమతులు అందజేస్తామని తెలిపారు. కరణం నిరంజన్ బాబు మాట్లాడుతూ కరణం శిష్టకరణం విద్యార్థులు ఐ.ఏ.ఎస్, ఐ.పీ.ఎస్ గా అవ్వాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలచంద్ర పిళ్ళై, కరణం వెంకటరత్నం, తొండమనాటి శ్రీధర్, కరణం సుబ్రహ్మణ్యం, కరణం శ్రీనివాసులు, పెద్దపాలెం సురేష్, కరణం శివయ్య, కరణం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## శుభలక్ష్మి పేరంటాలు



శ్రీ పట్నాయికుని జానకేశ్వరరావు గారి నివాస ప్రాంతంలో వారి తల్లి గారైన శ్రీమతి శుభలక్ష్మీ పేరంటాలు, గత 38 ఏళ్ళుగా ప్రతి ఏటా ఓ పండుగ లా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే తేది 24-02-2024 (శనివారం) న జరిగిన మాఘ పౌర్ణమి ఉత్సవ సంబరం, బంధువులు, స్థానిక ప్రజలతో కిక్కిరిసిపోయింది. శ్రీ పి. జానకేశ్వర రావు,వారి కుమారులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్,పి. బాలగోవింద రావు గార్లు వచ్చిన అతిథులను సాదరంగా ఆహ్వానించారు. ఉత్సవ నిర్వహణ సారథి ట్రస్ట్ చైర్మన్ శ్రీ పి.వి.వి. ప్రసాద్ గారు పసందైన భోజన ఏర్పాట్లు చేసి అందరికీ అందేలా చూసారు. .ప్రధాన కార్యదర్శి బగ్గాం శ్రీనివాసరావు వారి అమ్మమ్మ గారైన శుభలక్ష్మి పేరంటాలు యొక్క విశిష్టతను వివరించారు. శిష్టకరణ సంఘ నాయకులు శ్రీ కే. శివప్రసాద్ గారు ప్రత్యేక వ్యాఖ్యాతగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ పూడి తిరుపతి రావు, ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి అనూషా పట్నాయక్, శ్రీ శశిధర్, రాష్ట్ర శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎన్.కే. మహంతి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆరికతోట చంద్రమౌళి, బీజేపి సీనియర్ నాయకులు ఎస్.వి.ఎస్. ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చ బ్యాంకింగ్ సెల్ కన్వీనర్ కే.వి.రమణ, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ చంద్రమౌళి, శ్రీ డొంకాడ అనీల్ కుమార్, శ్రీ వంతరాం చంద్రమౌళి, శ్రీమతి డబ్బిరు ప్రశాంతి పట్నాయక్, శ్రీ చంద్రమోహన్, శ్రీ దుగ్గివలస శ్రీనివాస్, శ్రీ సురేష్ కుమార్, ఇతరులు హాజరయ్యారు.



## విద్యార్థులకు శిష్టకరణం యువత పరీక్ష కిట్లు



శిష్టకరణం యువత రాష్ట్ర సంఘం వారు 2024 మార్చి నెలలో టెన్త్ మరియు ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ పరీక్ష కిట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణం ప్రముఖులు శ్రీ సాలిహుండం రమణమూర్తి, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ డబ్బీరు శ్రీకాంత్, శ్రీ పక్కి అరుణ్ సాయి పట్నాయక్, శ్రీ మునగవలస రామకృష్ణ మాస్టర్, మరడం రవికాంత్ మరియు శిష్టకరణం యువత బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విశాఖపట్నంలోని పంజాబ్ హోటల్ జంక్షన్ వద్ద ఉన్న శిష్టకరణం ఫౌండేషన్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జరిగింది.

## కూర్మన్నపాలెం సమావేశానికి శిష్టకరణం యువత హాజరు



ప్రతినెల 4 వ ఆదివారం కూర్మన్నపాలెం సంఘం మీటింగ్ అవుతుంటుంది. ఈ నెల సమావేశానికి శిష్టకరణం యువత సభ్యులని ఆహ్వానించగా, అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మరడం రవికాంత్ హాజరయ్యారు. కూర్మన్నపాలెం సంఘం అధ్యక్షులు సత్యారావు, ప్రధాన కార్యదర్శి గంగవరం గోపి, ట్రెజరర్ గురునాథ్, మూర్తి, రవి, నారాయణ రావు, వారితోపాటు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎస్ వరలక్ష్మి గారు వారిని ఎంతో ఆప్యాయంగా ఆదరించారు శాలువతో సన్మానించి, కండువా కప్పి, ఒక జ్ఞాపికను అందించారు.

## నెల్లిమర్ల అసెంబ్లీ అభ్యర్థికి అభినందనలు



జనసేన పార్టీ సీనియర్ నాయకులు, మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ త్యాడ రామకృష్ణ, ఇతర జనసేన నాయకులతో నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గం జనసేన - టీడీపీ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి లోకం మాధవి గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్గఢ్



## రాయ్‌పూర్ లో సంక్రాంతి మిలన్ ప్రోగ్రామ్

సంక్రాంతి మిలన్ కార్యక్రమం ఛత్తీస్‌గఢ్ శిష్టకరణం అసోసియేషన్, రాయ్‌పూర్ ఆధ్వర్యంలో 4 ఫిబ్రవరి 24న శ్రీ బాలాజీ విద్యా మందిర్ రాయ్‌పూర్‌లో జరిగింది. మెడిషైన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సుశీల్ శర్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సంక్రాంతి మిలన్‌ను పురస్కరించుకుని శిష్టకరణం కుటుంబం సమావేశమైంది. శ్రీమతి సరళా పట్నాయక్‌కు లీలా ఫౌండేషన్ శిష్ట బ్రేవ్ ఉమెన్ సమ్మాన్‌ను ప్రదానం చేసింది. కమ్యూనిటీ కోసం వారి నిస్వార్థ సేవలకు శ్రీ సుభాష్ చంద్ర పాత్రో, శ్రీ సతీష్ మంత్రి, రాజు మంత్రిని సి.జి.ఎస్.కే.ఏ సన్మానం చేసింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.









## రాగం తాళం పల్లవి



శిష్టకరణం కమ్యూనిటీ యొక్క సాంస్కృతిక మరియు అభినయ ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి 25 ఫిబ్రవరి 24న శ్రీ సి.ఎచ్ మోహన్ రావు సి.జి. రాయ్‌పూర్ నివాసంలో జరిగిన సి.జి.ఎస్.కె.ఎ సమావేశంలో సాంస్కృతిక వింగ్ ఏర్పాటు చేయబడింది. శ్రీ సి మోహన్ రావు నేతృత్వంలోని 6 మంది సభ్యుల డైనమిక్ బృందం వ్యూహరచన చేసి, శిష్టకరణ సంఘంలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహిస్తుంది. పై విభాగాల్లోని స్త్రీ పురుష వయో బేధం లేకుండా ప్రతిభావంతులు ఎవరైనా వారిని సంప్రదించి వారి పేర్లను ఉచితంగా నమోదు చేసుకోవచ్చు.

## తిలకభారతి స్కూల్ లో ఉడాన్-2 వేడుక

తిలక్ భారతి EM స్కూల్, గోగావ్ 29 జనవరి 2024న దరోహర్ అనే థీమ్‌తో తన వార్షిక ఫంక్షన్ ఉడాన్-2ని జరుపుకుంది.




ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వార్డు కౌన్సిలర్ శ్రీ నారద్ కౌశల్ అభినందించారు. పాఠశాలకు అన్ని విధాలుగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. భారత సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రధానాంశంగా తీసుకుంటూ, విద్యార్థులు వివిధ నృత్య కళలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



గౌరవ అతిథి శ్రీ రమాకాంత్ ఝా, నోడల్ అధికారి టాపర్లకు అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేశారు. డా. రమేష్ పట్నాయక్, సైన్ ఎన్ పాత్రో స్కాలర్‌షిప్ ను, చి. వంశిక అగర్వాల్, చి. జితేపాల్ సాహూలకు అందజేసి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కొనియాడారు. కుమారి అనీషా కుత్వాల్‌కు శ్రీమతి రాజ్‌కుమారి పాత్రో ఆల్‌రౌండర్ ట్రోఫీని అందించారు. సభకు శ్రీమతి నేహా భట్ పట్నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## తిలక్ భారతి పాఠశాల విద్యార్థుల విష్ణు సహస్రనామ పారాయణము



మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి రాజ్‌కుమారి పాత్రో, డా. పేరి అరుణతో కలిసి తిలక్ భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లోని 300 మంది విద్యార్థులు ఒక రోజులో 51 లక్షల మంది విష్ణు శాస్త్రనామం జపించే ప్రావీణ్యం సంపాదించేలా శిక్షణ ఇచ్చారు. చాలా మంది భారతీయులు మరియు NRIలు విద్యార్థుల ఈ ప్రయత్నాన్ని మెచ్చుకుని, శ్రీమతి పాత్రో & డాక్టర్ అరుణకు ప్రశంసలు కురిపించారు. త్వరలో రామాయణ తరగతులు ప్రారంభిస్తామని వీరు హామీ ఇచ్చారు.

# సౌభ్రాతృత్వ పుట – పశ్చిమ బెంగాల్



## ఖరగ్‌పూర్‌లో పదవీ విరమణ కార్యక్రమం

శ్రీ దశమంతురావు కిరణ్ కుమార్ 29-02-2024 న ఖరగ్‌పూర్ రైల్వే వర్క్ షాప్ లోని నుండి పదవీ విరమణ పొందారు. ఈ విషయంలో అతను రైల్వే కాలనీలో ఉన్న ఖరగ్‌పూర్ జైహింద్ నగర్ మోడ్రన్ క్లబ్‌లో తన సహోద్యోగులకు మరియు కొన్ని శిష్టకరణ కుటుంబాలకు చెందిన సన్నిహిత మరియు ప్రియమైన స్నేహితులకు భోజనం ఏర్పాటు చేశారు. వారు శ్రీ కిరణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అతని కుటుంబంతో పాటు రిటైర్మెంట్ జీవితాన్ని సంతోషకరమైనదిగా గడపాలని ఆశీర్వదించారు.





వివిధ హోదాల్లో శిష్టకరణ ప్రముఖులు ఆయనకు మొమెంటో, శాలువా, సన్మాన పత్రాన్ని అందజేశారు.





# కలం స్నేహితులు

## సాహితీ సేవలో శిష్టకరణాలు – ఫిబ్రవరి 2024

1) వీర వసంతేశ్వర స్వామి మహిమా కవి సమ్మేళనం శ్రీకాకుళం జిల్లా గారమండలం సాలిహుండం వేణుగోపాలపురం కొండపై ఘనంగా జరిగింది. మహేంద్ర రవికుమార్ శర్మ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వీరవసంతేశ్వర స్వామి ప్రతిష్టా మహోత్సవం నిర్వహించారు. ఆ సందర్భంగా అవధాన కార్యక్రమం, కవి సమ్మేళనం నిర్వహించారు. కవులు వీర వసంతరేశ్వర స్వామిపై, సాలిహుండం బౌద్ధ క్షేత్రాలపై కవితలు చదివారు. కవులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ నుంచి తెలుగు వెలుగు సాహితీ వేదిక ప్రతినిధులు శ్రీ మోటూరు నారాయణ రావు, శ్రీ డబ్బీరు వెంకట రమణ మూర్తి (శరత్కవి), డా. భోగెల ఉమా మహేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో ప్రాంతాల నుండి విచ్చేసిన ఉద్దండులైన పండితోత్తముల ద్విగళ అవధానం కార్యక్రమంలో వివిధ ప్రక్రియలు అంశాలపై ప్రశ్నలు, పూరణానికి సమస్యను, శబ్దభేది విద్యధారణలో సంక్లిష్ట పదాన్ని సంధించడం, మొదలైన కవిపండిత సభలో పాల్గొని అందరి ప్రశంసలు పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని శ్రీ శరత్కవి తెలిపారు.



2) తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేయుచున్న సాహిత్య సంస్థ తెలుగు వెలుగు జాతీయ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 141వ అంతర్జాతీయ అంతర్జాల శతాధిక కవి సమ్మేళనంలో కవి రచయిత శ్రీ ఉదండ్రావు రమణబాబు కవిత ఉత్తమ కవితగా ఎంపికైంది.



3) శ్రీ టి.ఆర్ పట్నాయక్, సిమిలిగూడ కు నైజం అంశం మీద నిర్వహించిన కవితా పోటీలు విజేతగా నిలిచినందుకు ప్రశంసా పత్రం శ్రీ శ్రీ కళావేదిక వారిచే.




4) 15.02.2024: శాలిహుండాం ఆధ్యాత్మిక సాహిత్య కార్యక్రమాల తర్వాత శ్రీకాకుళం జిల్లా యాత్రలో భాగంగా పాతపట్నం శ్రీ నీలమణి దుర్గమ్మ అమ్మవారి దర్శనానంతరం స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి ని మర్యాదపూర్వకంగా కలిసిన హైదరాబాద్ కవుల బృందంతో శ్రీ మోటూరు నారాయణ రావు, శ్రీ డబ్బీరు వెంకట రమణ మూర్తి ( శరత్కవి)



5) దీ:7-2-2024 బుధవారం సాయంత్రం సహృదయ సాహితి వారి కవి సమ్మేళనంలో పాల్గొని తన గేయకవితని వినిపిస్తున్న రామతాత.

6) పారే నది - బంగారు నిధి- అంశం గా తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాలం ద్వారా కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో వంద మంది కవులుపాల్గొన్నారు. వారిలో 20 మంది కవులను ఎంపిక చేసి టాప్20 గా ఎంపిక చేయడ మైనదిని, న్యాయ నిర్ణేతలుగా గా డా. గౌరవరాజ్ సతీష్ కుమార్, మీసాల చిన గౌరీ నాయుడు వ్యవహరించారని డా. బి.హెచ్.వి రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమం దాలినాయిడు మాస్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డా. మోటూరి నారాయణరావు, శ్రీ రామతాత, శ్రీ డబ్బీరు శ్రీకాంత్, శ్రీ ఉద్దండరావు రమణ బాబు, శ్రీ బలివాడ వేణుగోపాల్ శిష్టకరణం లు పాల్గొన్నారు.




7) దీ 12-2-2024 సోమవారం సాయంత్రం అలరించిన అమరావతి విశ్వ సాహితి కవి సమ్మేళనం లో శ్రీ పట్నాయకుని రామకృష్ణారావు (ప్రాస కవితల రామతాత).




8) జాతీయ 129వ శతాధిక కవిసమ్మేళనం, జాతీయ సాహితీ సదస్సులో పట్టణానికి చెందిన శ్రీకాకుళం సాహితీ చైతన్య కిరణాలు,బాల కథానిలయం వ్యవస్థాపకులు డాక్టర్ బోగెలఉమామహేశ్వరరావు (ఉమాకవి) కథా నిలయంపైపరిశోధన పత్రం సమర్పించారు. శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనలో కథా నిలయం వ్యవస్థాపకులు కాళీపట్నంరామారావు తెలుగు సాహిత్యంలో చేసిన కృషిపైపరిశోధన పత్రం సమర్పించారన్నారు



*Continued on next page...*

# కలం స్నేహితులు

## సాహితీ సేవలో శిష్టకరణాలు – ఫిబ్రవరి 2024

*Continued from previous page...*




**9)** ఘంటసాల ఏభయ్యో వర్ధంతి సందర్భంగా, విజయనగరం జిల్లా రాజాంలో స్వరనీరాజనం పేరిట నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి పాటల పోటీల్లో శ్రీ కుదమ తిరుమలరావు పాల్గొని ద్వితీయ బహుమతి పొందారు. పదిమందిలో పాట పాడినా అది అంకితమెవరో ఒకరికే అనే పాటను తిరుమలరావు ఆలపించి



**10)** రవీంద్రభారతి లో సన్మానం - మహతీ సాహితీ కవిసంగమం, కరీంనగర్ వారి కవితల వేడుక. ప్రతి రోజూ ఒక కవితలో భాగంగా వందరోజుల కవితా పండుగలో భాగంగా తమ కవితలను పూర్తి చేసుకుని పుస్తకాలను ముద్రించుకున్న కవివరేణ్యులను మహతీ సాహితీ కవిసంగమం తరపున 18-02-24 ఆదివారం నాడు రవీంద్ర భారతిలో విశిష్ట అతిథుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ బృహత్తర కార్యక్రమంలో మన శిష్టకరణాల నుంచి కూడా శ్రీయుతులు గౌ. వి.టి.ఆర్. మోహనరావు, శ్రీ మోటూరి నారాయణరావు, మరియు శ్రీ ఉదాండ్రవు రమణబాబు గార్లు పాల్గొని తమ కవితలను అందించి ఘన సత్కారాలు పొందడం ఆనందించదగ్గ విషయం.



**11)** హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ పక్కి ఢిల్లీ శంకర్ పట్నాయక్ కు గోదావరి పురస్కారం సత్కారం, మాతృ భాషా దినోత్సవం సందర్భంగా జరిగింది.

**12)** తెలుగు ప్రాచీన సాహిత్యం పై సెమినార్ ప్రసంగం శ్రీ రఘుపాత్రుని సాయిశివచే.





## చిత్ర కవితలు

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2024 ఫిబ్రవరి నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*










# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | వినీత పట్నాయక్ |
| ఇంటిపేరు | మునగవలస |
| తండ్రి పేరు | ఎం.శ్రీనివాస్ పట్నాయక్ |
| గోత్రం | ఆత్రేస |
| పుట్టిన తేది | 31-Jul-1994 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | హేమలత |
| ఇంటిపేరు | బీరం |
| తండ్రి పేరు | మాలికార్జున రావు |
| గోత్రం | గార్గయ |
| పుట్టిన తేది | 14-Feb-1995 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యాపారం టైలరింగ్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | HSC / INTER |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | ఉషా రాణి |
| ఇంటిపేరు | బెహ్రా |
| తండ్రి పేరు | బి. లక్ష్మీనారాయణ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 16-Mar-1986 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఐ.టీ. సొలుషన్స్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | డైవోర్సీ, హైదరాబాద్, జననం "82-" 86 |



| | |
|---|---|
| పేరు | మానస వినోద్ |
| ఇంటిపేరు | డప్పీరు |
| తండ్రి పేరు | డి. మధుసుధన్ రావు |
| గోత్రం | కౌశ్యప |
| పుట్టిన తేది | 21-Sep-1997 |
| నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5' 6" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి నారాయణ కళాశాల |
| పనిచేసే స్థలం | విజాగ్ |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | జననం "88-"93, ఇంటర్+, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | కిరణ్ కుమార్ |
| ఇంటిపేరు | పట్నాయక్ |
| తండ్రి పేరు | దివంగత పురుషోతం |
| గోత్రం | కౌశ్యప |
| పుట్టిన తేది | 31-Mar-1990 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 6' |
| రంగు | |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | మెహర్ పృథ్వీ |
| ఇంటిపేరు | బట్లంకి |
| తండ్రి పేరు | బి. శ్రీనివాస్ |
| గోత్రం | విశ్వాస |
| పుట్టిన తేది | 4-Apr-1991 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఆర్బిట్ & ప్రై. ఇండియా ప్రైవేట్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BBM / BBA |
| ప్రాధాన్యత | ఉద్యోగం, తెలుపు రంగు, డిగ్రీ పైన |

| | |
|---|---|
| పేరు | కౌశిక్ |
| ఇంటిపేరు | పెదపెంకి |
| తండ్రి పేరు | పి. నాగేశ్వరావు |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 21-Jun-1992 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 8" |
| రంగు | |
| వృత్తి | ప్రై. ఉద్యోగి స్టార్టెక్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | అనిరుధ్ |
| ఇంటిపేరు | సదాశివుని |
| తండ్రి పేరు | ఎస్.ఎస్.రావు |
| గోత్రం | శ్రీవత్స |
| పుట్టిన తేది | 28-Nov-1994 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

# సౌందర్యమస్తు

## సహజ సౌందర్యానికి 10-స్టెప్ ల మేకప్ ప్రక్రియ

### స్టెప్ #1: ప్రెప్ మరియు ప్రైమ్



ప్రొఫెషనల్ వలె దశలవారీగా మేకప్ వేయడంలో మొదటి దశ మీ చర్మాన్ని సిద్ధం చేయడం. ధూళి, జిడ్డు తొలగిస్తూ మీ ముఖాన్ని శుభ్రపరచడం ద్వారా ప్రారంభించండి. చర్మం శుభ్రపడిన తర్వాత, ప్రైమర్ వేసి మేకప్ కోసం మృదువైన బేస్ ను సృష్టించండి.

### స్టెప్ #2: లోపాలను కప్పివుచ్చండి



సంపూర్ణ ఛాయను పొందడానికి, నల్లటి వలయాలు, మచ్చలు, ఎర్రదనం వంటి లోపాలను దాచడం చాలా అవసరం. అదనపు కవరేజ్ అవసరమయ్యే చోట్ల కొద్దిగా కన్సీలర్ని వేసి, మీ వేలికొనలతో, తడిగా ఉన్న బ్యూటీ బ్లెండర్ తో లేదా మేకప్ బ్రష్తో వృత్తాకార కదలికలతో సున్నితంగా పగుళ్లు లేకుండా దిద్దండి.

### స్టెప్ # 3: పరిపూర్ణ ఛాయ కోసం ఫౌండేషన్



తదుపరి దశ మీ మిగిలిన చర్మపు ఛాయను కూడా ఫౌండేషన్ తో దిద్దడం. తేలికపాటి, సహజ ఛాయగల కనిపించే ఫౌండేషన్ని ఎంచుకోండి. దీన్ని బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించి ముఖానికి అప్లై చేసి, సహజ రూపం వచ్చేలా దిద్దండి.

### స్టెప్ # 4: ఫినిషింగ్ పౌడర్ తో సెట్ చేయండి

ఇక మీ బేస్ మేకప్ కప్పి ఉంచడంవల్ల నష్టం లేదు. మీ మేకప్ నిలుపుకోవడానికి, చెమట, జిడ్డు మరియు అవాంఛిత ప్రకాశాన్ని నివారించడానికి, మీ ఫౌండేషన్ని మ్యాట్ ఫినిషింగ్ పౌడర్ తో దిద్దండి. మెత్తటి బ్రష్ ఉపయోగించి మీ ముఖంపై తేలికగా దులపండి, టి-జోన్ మరియు జిడ్డుకు గురయ్యే ఇతర ప్రాంతాలపై దృష్టి పెట్టండి. ఈ స్టెప్ మీ మేకప్ ఎక్కువసేపు ఉండటానికి సహాయపడుతుంది, అలాగే మీ చర్మానికి మృదువైన, సహజమైన ఆకృతిని ఇస్తుంది.



### స్టెప్ # 5: మీ కనుబొమ్మలను నిర్వచించండి

బాగా నిర్వచించిన కనుబొమ్మలు మీ ముఖ నిర్మాణానికి, సహజ రూపానికి దోహద పడతాయి. స్పూలీ బ్రష్ లేదా శుభ్రమైన మస్కారా వాండ్ ను ఉపయోగించి మీ కనుబొమ్మలను పైకి బ్రష్ చేయడం ద్వారా ప్రారంభించండి. తర్వాత, మీ జుట్టు రంగుకు సరిపోయే కనుబొమ్మ పెన్సిల్ లేదా పౌడరు ఉపయోగించి, చిన్నగా అద్దుతూ ఖాళీ ప్రాంతాలను నింపండి. ఆలా అద్దినప్పుడు, మీ జుట్టు పెరుగుదల సహజ దిశను అనుకరిస్తూ, తేలికగా ఉంచాలని గుర్తుంచుకోండి.



### స్టెప్ # 6: నిశ్చలమైన కంటి అలంకరణ

సహజమైన రూపం కోసం, మీ కనురెప్పలకు మృదువైన మరియు తటస్థ ఛాయలను ఎంచుకోండి. మీ కనురెప్పలపై లేత ఛాయను బేస్ గా వర్తించండి, తరువాత నిర్వచనం కోసం క్రీజులో కొద్దిగా ముదురు ఛాయను వర్తించండి. నిశ్చలమైన, మృదువైన రూపాన్ని అందించడానికి దాని క్రీమీ ఫార్ములా సహాయంతో రంగులను సరళంగా మిళితవరచండి.





### స్టెప్ # 7: మీ కనురెప్పలను మెరుగు వరచండి

మరీ అతిగా కాకుండా మీ కళ్ళు హైలైట్ చేయడానికి, మీ కనురెప్పలకు మస్కారా వర్తించండి. మీ కనురెప్పల అడుగున ప్రారంభించి, వాండ్ ను అటు ఇటు తిప్పుతూ, పైకి అనండి. ఈ టెక్నిక్ కనురెప్పలను వేరు చేస్తూ, ఆకట్టుకునే ప్రభావాన్ని సృష్టించడానికి సహాయపడుతుంది.



### స్టెప్ # 8: మృదువుగా చెక్కిన చెక్కిళ్ళు

మీ ముఖానికి రంగు మరియు పరిమాణాన్ని ఇవ్వడానికి, మీ బుగ్గలను మృదువుగా చెక్కేలా బ్లష్ మరియు బ్రాంజర్ ఉపయోగించండి. మీ శరీర ఛాయకు సరిపడే బ్లష్ షేడ్ ను ఎంచుకోండి - శ్రేణి ఎంచుకోవడానికి రెండు ప్యాలెట్లు ఉన్నాయి. వెచ్చని అండర్టోన్ల కోసం 'గోల్డెన్ అవర్' యొక్క ఎర్రటి ఛాయను, మరియు చల్లని అండర్టోన్ల కోసం 'సన్ కిస్ట్ గ్లో' యొక్క పింక్ షేడ్ ను వాడాలని మా సూచన. మెత్తటి బ్రష్ తో మీ బుగ్గల ఆపిల్స్ కు అప్లై చేయండి. సహజమైన రూపం కోసం, చిరునవ్వుతో మీ కణతల వైపు బ్లష్ ను సున్నితంగా మిళితవరచండి. తరువాత, నిశ్చలమైన ఆకృతిని సృష్టించడానికి మీ బుగ్గలు, కణతలు మరియు దవడ లోతులలో బ్రాంజర్ ను వర్తించండి.



### స్టెప్ #9: సరళమైన మెరుపులు ఇవ్వండి

సహజమైన మేకప్ రూపంలో ముఖం యొక్క ఎత్తైన ప్రదేశాలలో చిన్న మెరుపు కలిగి ఉంటుంది. సహజమైన, కొద్దిపాటి శైలి గల రూపాన్ని అందించడానికి కనిష్ఠంగా హైలైటర్ని ఉపయోగించండి. మీ చెంప ఎముకల పైభాగంలో, ముక్కు కొనపై మరియు పై పెదవి వంపుపై వర్తించండి. తీవ్రమైన మెరుపు కంటే సూక్ష్మమైన మంచులాంటి ప్రభావాన్ని సృష్టించడం లక్ష్యం. ఈ విషయంలో మీ వేలిని పాయింట్లపై తేలికగా వర్తింపజేస్తూ మిళితవరచండి, తద్వారా అది సహజంగా కాంతిని పట్టుకుంటుంది.



### స్టెప్ #10: సహజ పెదవి రంగు

ఇప్పుడు, ప్రొఫెషనల్ వలె దశలవారీగా మేకప్ వేయడంలో చివరి దశ, మీ సహజమైన పెదవుల ఛాయను మెరుగుపరిచే పెదవి రంగును ఎంచుకోవడం. ద్రవపు లిప్స్టిక్ను మీ పెదాలకు వర్తించండి, మధ్యలో నుండి ప్రారంభించి మూలల వైపుకు వెళ్లండి. మీ పెదవులను చప్పరించకుండా దానిని పూర్తిగా ఆరనిస్తే, మీరు బర్గర్ తిన్నా, లేదా టీ తాగినా పాడవని ఖచ్చితమైన పొర తయారవుతుంది.



*- సంకలనం: దోమంతురావు శిల్ప*

# ప్రతిభాస్థలి

## మిస్ అరాహా రాతి కళ

ముంబైకి చెందిన మన టీనేజర్ మిస్ అరాహా ప్రారంభించిన రాతి పనిని లేఖ పంచుకుంటుంది. ఆమె ఒకసారి రాతి ఉంగరాన్ని చెక్కింది. తన మరో సృష్టి రాతితో చెక్కబడిన శిలాజం. శిలాజం అనేది గ్యాస్ మరియు చమురుగా పరిణమించిన కోట్ల సంవత్సరాల వయస్సు గల జీవ అవశేషం. సాధారణంగా పారిశ్రామిక ఉపయోగం కోసం సేకరించబడుతుంది. ఇంధనాలను శిలాజ ఇంధనాలు అని కూడా అంటారు, ఎందుకంటే అవి వాటి నుండి తయారవుతాయి. సుత్తి మరియు ఉలితో శిలాజాన్ని చెక్కడం ద్వారా ఆమె 3D రిలీఫ్ ఫారమ్‌ను సృష్టించారు. తర్వాత ఇసుక పేపర్‌తో మృదుత్వాన్ని ఆపాదించి, మైనపు పాలిష్‌తో తుది రూపాన్నిచ్చారు. చేతి పనికి సంబంధించిన ఏదైనా ఖచ్చితంగా చికిత్సాపరమైనది, మశరీరం మరియు మనస్సు సమన్వయాన్ని పెంచుతుంది. అరాహా శ్రీమతి వత్సలరావు కుమార్తె, మరియు శ్రీమతి ఉమా, శ్రీ కుప్పిలి రాజా రామ్మోహన రావు మనవరాలు.









# భూగ్రహాన్ని కాపాడుదాం

## మొక్కల కుండీలుగా ఊరగాయ జాడీలు, మూతలు పునర్వినియోగం

మనమందరం మన ఇళ్లలో చిన్న చిన్న పునర్వినియోగ పనులు చేస్తాము! చెన్నైకి చెందిన వందన అదివిష్ణు తిరిగి ఉపయోగించిన కొన్ని సాధారణ ఊరగాయ జాడీలు ఇక్కడ చూడండి. జాడీలను మొక్కల కుండీలగా ఉపయోగించారు. జాడీ మూతలను జనపనార తీగలను వేలాడదీసే అలంకరణ మూలకంగా, లేదా అదనపు నీటిని సేకరించే కుండీ అడుగు ట్రేలుగా ఉపయోగించారు.







## గ్రహాన్ని రక్షించడంపై చిన్న ప్రచార సాధనాలు

పర్యావరణ రక్షణకు మన చుట్టూ చాలా జరుగుతున్నాయి, కానీ తరచుగా గమనించడంలో, ఆచరించడంలో మనం విఫలమవవచ్చు. మనం కొనడమే లేదా ఇతరులకు సూచించడం చేస్తుందవచ్చు కానీ ఇది ఆచరించడం కష్టం. అందుకే మనకు, ఇతరులకు నిరంతరం గుర్తుచేసే జ్ఞాపికలు ఉంటె చిన్న మార్పులకు దారితీస్తాయని, భవిష్యత్తును ఆశాజనికం చేస్తాయని నేను భావిస్తున్నాను.

వివిధ వ్యాఖ్యలతో కూడిన సీసాలు ఇక్కడ చూడండి:

1. లోపల 100% మంచి పానీయం. అదే మంచినీళ్లు.

2. బాహ్య ఆరోగ్యం అంతర్గతంగా ప్రారంభమవుతుంది. ఇది శరీరానికి మరియు బాహ్యప్రపంచానికి వర్తిస్తుంది.

3. రోజుకు రెండుసార్లు నింపండి, ఏదీ వృథా చేయవద్దు. ప్రతిరోజూ కనీసం 2 లీటర్ల నీటిని వృథా చేయకుండా త్రాగితే మంచి ఆరోగ్యం కలుగుతుంది.

4. ప్రశాంతంగా ఉండండి, ఎక్కువ నీరు త్రాగండి. ఇది శాంతియుత వాతావరణాన్ని కలిగి ఉండటానికి సహాయపడుతుంది.

ఇలా రోజూ వాడుకలో ఉండే ఈ మామూలు వాటర్ బాటిల్స్ ద్వారా ఈ చిన్న చిన్న చిట్కాలను గుర్తు చేసికోవచ్చు.

*- వందన ఆదివిష్ణు*



# మీ మాట!

## ఫిబ్రవరి లేఖపై వాట్సాప్ గ్రూపులలో అభిప్రాయాలు

ఫిబ్రవరి 2024 లేఖ చదివారా? వెంటనే చదవండి. పేజీ7 లోని సంపాదకీయం స్ఫూర్తిదాయకం. మనవారు శిష్టకరణాలకు సహాయసహకారాలందించే కార్యక్రమాలు నిర్వహించడంలో ఎంత శ్రద్ధచూపుతున్నారో (పేజీ8 నుండి పేజి11 వరకు) అంతే శ్రద్ధ రాజకీయాలలో కూడా (పేజి13) చూపడం అభినందనీయం.ఆహ్వానించతగ్గది. ఈ లేఖలో మొదటి పేజీలోని బలివాడ హరిబాబుగారి వ్యాసంనుండి చివరి పేజీ SOL న్యూస్ కేలండర్ రిలీజ్ వరకు అన్ని పేజీలూ విలువైనవే. మంచి వార్తలున్నవే. వదలకుండా చదివించేవే. మధ్యలో పేజీ16 లోని ఎక్కడో మహారాష్ట్రలో నాగపూర్ లో ఉన్న శిష్టకరణాలు మన సంప్రదాయాల్ని మరిచిపోకుండా ఘనంగా హల్దీకుంకుమ కార్యక్రమం నిర్వహించారు. ఇది తప్పకచదవండి. తెలుగు రాష్ట్రాలలోని మహిళలు ఇలాంటి కార్యక్రమాలుచేసి లేఖ దృష్టికి తీసుకురండి. పదిమందికి ఆదర్శంగా నిలవండి. మొత్తానికి లేఖ చాలాబాగుంది.

*సదాశివుని లక్ష్మణరావు*

***

సమయాభావం వల్ల అయితే కనీసం ఒక Glance అన్నా యివ్వండి. ఒక రకమైన ఇన్స్పిరేషన్ కలుగుతుంది.

*బ్యాంకర్ నర్సీపురం గోపాల కృష్ణ*

***

ఫిబ్రవరి... 04... ఆదివారం లేఖ సంచిక... రానే వచ్చింది... దాదాపుగా మనవాళ్ళు చదివి వుంటారు.

ఈ సంచికలో విశ్లేషణాత్మక నైపుణ్యాల డేటాను సేకరించి, సమీకరించి పాఠకులకు అందించారు. మన కులాన్ని మరింత ప్రోత్సహించే ఈ పత్రిక మనం చేసే కార్యక్రమాలు, కులాబివృద్ధికి ఉపయోగపడే ఎన్నో సామర్థ్యాలు వెలికితీసి, అందరికి అందిస్తుంది. శిష్టకరణ లేఖ (మాసపత్రిక) నిర్వాహకులకు అభినందిస్తున్నాను. క్రమం తప్పకుండ ప్రతీ నెల మొదటి ఆదివారం విడుదలయ్యే ఈ లేఖ శిష్టకరణ బంధువులకు ఉపయోగార్డం, నైపుణ్యాల గురించి మాట్లాడుతున్నాను. అంటే ఒకరికి తెలిసిన విషయాలు, వారి ప్రతిభ, వారి సమర్జ్యం ఇంకొకరికి తెలియ చెప్పడం. ఇది చాలా అవసరం. భారత దేశం లో ప్రతీ శిష్టకరణ బంధువు, సంఘాలు, వారి వారి ప్రగతి, అభివృద్ధి గూర్చి ఈ లేఖలో వచ్చేటట్టు చూడాలి. వారి నైపుణ్యం, అభివృద్ధి కి చేసే కార్యక్రమాలు మరొకరి స్ఫూర్తి కలిగే విధంగా ఉంటుందని ఆశిస్తున్నాను.

*బలివాడ హరిబాబు*

***

నమస్తే, ఈ రోజు షూటింగ్ లో ఉండటం వలన లేట్ గా ఇప్పుడే ఈ నెల 'లేఖ' చూసాను. ఎప్పటిలాగే అన్ని రంగాలకు చెందిన వార్తలతో వెలువరించారు. అభినందనలు. నా వార్తను ప్రచురించినందుకు ధన్యవాదములు. లేఖ అవార్డులు మీరనుకున్నట్టు ప్రతిష్టాత్మకమైన అవార్డులు కావాలని ఆశిస్తున్నాను.

*బాసంగి సురేష్, హైదరాబాద్*

***

సర్, శిష్టకరణం లేఖలో స్థలం కేటాయించినందుకు ధన్యవాదాలు.

*డా. అరికతోట కనకరాజు*

***

ధన్యవాదాలు, ప్రింట్ మీడియాకు మీరు అమూల్యం. నమస్కారం.

*కృష్ణ కుమార్ నాగపూర్*

# మన సంపదలు

## మూడవ కన్ను



*Giridhar is a spiritual seeker graced by realized Gurus Shri Badarinayanji and Leslie Temple Thurston.*

ఇంతకుముందు మూడో కన్ను తెరవడంపై కథనం ప్రచురించబడింది మరియు ఒక అంశం చర్చించబడింది. ఈ వ్యాసంలో వేరే అంశం చర్చించబడుతుంది. మూడో కన్ను తెరవడం అంటే ఏమిటి? ఇతిహాసాలలో శివుని మూడవ కన్ను తెరవడంతో దాని ప్రతీక ప్రాతినిధ్యం ఏమిటి? తరచుగా యోగాలో, మరియు రహస్య అభ్యాసాలలో ప్రతీకవాదం ఉపయోగించబడుతుంది. తరచుగా కథలు వింతగా మరియు తప్పుదారి పట్టించేవిగా ఉంటాయి, మరియు గందరగోళం లేదా భయాన్ని కలిగిస్తాయి. అయితే అలాంటి గందరగోళం నిజంగా ఒక ఆచరణాత్మక అనుభవం సంభవించినప్పుడు మరియు నిజమైన అనుభవం కలిగినప్పుడు మాత్రమే, తొలగిపోయి, నిజము విశదీకరించ బడుతుంది. అప్పటి వరకు కథలు నిజమా కాదా అని మాత్రమే ఆలోచిస్తారు. శివుడు మూడవ కన్ను తెరిచినప్పుడు అతను చూసే ప్రతిదాన్ని మూడవ కన్నుతో నాశనం చేస్తాడు అని పురాణం చెబుతుంది. ఇది ప్రతీకాత్మక వ్యక్తీకరణ, మరియు సాధకుడు దీని నుండి కొన్ని కీలకమైన అంశాలను గ్రహించాలి. నిజానికి ప్రతి యోగి స్వయంగా శివుడిగా మారాలి, ప్రతి యోగి తన మూడో కన్ను తెరవాలి. శివుడు స్వర్గలోకంలో లేదా కైలాసములో కూర్చున్న దేవుడు కాదు. ఎవరైనా పొందగలిగే అత్యున్నత యోగ స్థితి శివుడు. శివుడిగా, యోగి తన మూడవ కన్ను తెరుస్తాడు. అకుంఠిత సాధన తర్వాత మరియు గురువుల దయ వలన మూడో కన్ను తెరుచుకుంటుంది. మూడవ కన్ను ఒకే సమయంలో పూర్తిగా వికసించకపోవచ్చు. యోగి మూడవ కన్ను తెరిచినప్పుడు, అతను తన మూడవ కన్నుతో కాల్చే సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు. కచ్చితంగా దేనిని అతను కాల్చేస్తాడు? యోగి తన సంస్కారాలను కాల్చివేయడం అంటే కర్మ స్మృతిని కాల్చడం మొదటి మరియు అన్నిటికంటే ముఖ్యమైనది. అతని నాడీలు కర్మ ఫలములతో మూసుకుపోయి ఉంటాయి. వీటినే సంస్కారాలు అంటారు. సంస్కారాలు సూక్ష్మ మరియు మనస్సు స్థాయిలో నిల్వ చేయబడతాయి. మనస్సు భౌతికమైన మెదడులో మాత్రమే కాదు, సూక్ష్మ శరీరం అంతటా వ్యాపించి ఉంటుంది, మరియు నాడులలో ఉంటుంది. దీనిని సాధారణంగా బురద లేదా కఫము మరియు వివిధ పేర్లతో పిలుస్తారు. ఇది నాడిలను అడ్డుకుంటుంది.

మూడవ కన్ను తెరుచుకున్న యోగి తన నాడులను చూడగలడు. అతను మూడవ కన్నుతో తన నాడులను  గ్రహిస్తాడు. అతను తన నాడులను భౌతిక కళ్ళతో చూడడు, కానీ మూడవ కన్నుతో గ్రహిస్తాడు. మూడవ కన్ను జ్ఞానం యొక్క స్థానం లేదా చైతన్యానికి ప్రవేశ ద్వారం. మూడవ కన్ను ఎరుక గలవానికి ప్రవేశ ద్వారం, అనగా ఆత్మకు ప్రవేశద్వారము. మూడో కన్ను తెరచుకుంటే యోగి తన నాడిని తెలుసుకోగలడు. అతను వాటిని భౌతికంగా కనులతో చూసిన చిత్రాలుగా చూడడు కానీ అతను తన నాడిలను తెలుసుకునే ఉత్తమ పరిశీలనను పొందుతాడు. అతను తన నాడిని మూడవ కన్నుతో చూసిన తర్వాత, అతను నాడిలను అడ్డుకునే సంస్కారాలను కూడా కాల్చవచ్చు. అతను సంచిత సంస్కారాలను శుభ్రపరుస్తాడు. మూడవ కన్ను తెరుచుకున్న యోగి, అతని నాడిలను శుద్ధి చేసి, నాడిలను నిరోధించే సంస్కారాలను కాల్చివేస్తాడు. మూడవ కన్నుతో కాల్చడానికి ఇది నిజమైన ప్రాముఖ్యత. వాస్తవానికి, లెస్లీ టెంపుల్ థర్స్టన్ వంటి ఉత్తమ యోగి తమను తాము శుభ్రపరచుకోవడమే కాక, తమ ముందు వచ్చిన వారి సంస్కారాలను కూడా మూడో కన్నుతో చూసి కాల్చివేయగలగుతారు. అనేక జీవితాల నుండి వచ్చే ఇతరుల కర్మ ఫలితాలను వారిని చూడటం ద్వారా వాటిని కాల్చివేయగల సామర్థ్యం వారికి ఉంటుంది. ఒక యోగి మూడవ కన్ను తెరవడం ద్వారా చేరుకోగల ఇంకా ఉన్నత స్థితిలు కూడా ఉన్నాయి. మూడవ కన్ను తెరవడం వివిధ స్థాయిలలో జరుగుతుంది. అయితే ఒక సాధకుడు ప్రతీకాత్మకమైన దహనం గురించి తెలుసుకోవలసినది, మూడవ కన్నుతో వస్తువులను మంటల్లోకి దహనం చేయడం కాదు, కానీ వాటిపై దృష్టి కేంద్రీకరించి వస్తువులలోని మాయను కాల్చడం. ఒక ఉత్తమ యోగి మూడవ కన్నుతో సాధకుని యొక్క విభిన్న ఆధ్యాత్మిక అంశాలను ప్రేరేపించగలడు. అతను లేదా ఆమె మరొక సాధకుని యొక్క మూడవ కన్ను తెరవగలరు. అయితే ఆత్మ సాక్షాత్కారము పొందిన యోగులు మాత్రమే అటువంటి నైపుణ్యాన్ని సాధించగలరు. మూడవ కన్ను కొంత స్థాయికి తెరచుకున్నప్పుడు, ఒక సాధకుడు తన లోపల చూసుకోవడం ద్వారా, ప్రతి ఒక్క రోజు చేసే కర్మలను మరియు తన స్వంత సంచిత సంస్కారాలను క్లియర్ చేసుకోగలడు. యోగి కనుబొమ్మల మధ్య ప్రాంతాన్ని చూడటం యొక్క ఉద్దేశ్యం మూడవ కన్ను మేల్కొలపడం.

# ఐక్యవేదిక కాలమ్

## నాగుమంత్రి వారి రిసెప్షన్ లో ఐక్యవేదిక సభ్యుల కలయిక

ప్రతి నెల మీ ముందుకు వచ్చే లేఖ, అలాగే అనేక విశేషాలు మీకు అందిస్తున్న ఒక వెబ్సైటు, ఒక ఫేస్బుక్ పేజీ, ఇక ఇప్పుడు త్వరలో రాబోతున్న లేఖ అవార్డ్స్, ఇవన్నీ శిష్టకరణం ఐక్యవేదిక మన కులసంఘానికి చేసే పలు సేవా కార్యక్రమాలలో కొన్ని. ఐక్యవేదిక బృందంలో సభ్యులు చాల రాష్ట్రాలలో ఉంటూ, అవసరాన్నిబట్టి ఆన్లైన్లో, అవకాశాన్నిబట్టి భౌతికంగా కలుస్తూ ఈ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్తున్నారు. ఈ మధ్యే భౌతికంగా కలిసే మరో అవకాశం ఐక్యవేదికకు కలిగింది.

18/02/2024 నాడు ఐక్యవేదిక సభ్యులు, శిష్టకరణం లేఖ కరస్పాండెంట్ సభ్యులు, ఆల్ ఇండియ శిష్టకరణ సంఘ కోశాధికారిగా నియమితుడైన శ్రీ నాగుమంత్రి మహేశ్వర్ ఖిలాయ్ వారి చెల్లెలు కూతురు పెళ్లి రిసెప్షన్ హైదరాబాదులో ఘనంగా జరిగింది. సంఘ కుల సభ్యులు విశేషంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ రిసెప్షన్ కు ఎ.ఐ.ఎస్.కె.ఎ అధ్యక్షులు శ్రీ కృష్ణారావు శిష్టకరణం, శరత్కవి శ్రీ డబ్బీరు వెంకట రమణమూర్తి, శ్రీ ప్రకాష్ రావు, శ్రీ పార్థసారథి, తదితరులు కూడా వచ్చారు.

ఐక్యవేదిక తరఫు నుంచి శ్రీ శేఖరమంత్రి నరహరినాథ్, శ్రీ దశమంత్రి నరేష్, శ్రీ మంత్రి నరసింహారావు, శ్రీ జన్నుమహంతి చంద్రబాబు, శ్రీ డబ్బీరు సురేష్ హాజరై శ్రీ నాగుమంత్రి మహేశ్వర్ గారితో ఐక్యవేదిక కార్యక్రమాల గురుంచి చర్చించడం జరిగింది.








ఐక్యవేదిక నుండి వెలువడబోతున్న తదుపరి పెద్ద విడుదల "లేఖ ఏన్యువల్ అవార్డ్స్" అని ఇదివరకే చెప్పాము. ఇంకా తేదీని ఖరారు చేయలేదు, కానీ ఇది తప్పకుండా నిర్వహిస్తాము.

అలాగే, "'లేఖ అవార్డ్' అనేది చాలా ప్రతిష్టాత్మకమైనదై ఉండాలి, అది నిజంగా విజేతను నిజంగా అర్హులుగా గుర్తించేదై ఉండాలి మరియు సులభంగా సాధించలేనిదై ఉండాలి" అని కూడా మేము చెప్పాము. హడావుడిగా ఏదో కానిచ్చి, నిర్హేతుకంగా విజేతలను ఎంపిక చేసి, కొన్ని సర్టిఫికెట్లు లేదా మెమెంటోలను అందజేసే కేవలం మరొక వేడుకగా ఉండకూడదనుకుంటున్నాము. సమయం తీసుకున్నప్పటికీ, ఇది ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూసే, ప్రతి సంవత్సరం నిర్వహించబడే, ఒక మంచి ఆలోచనాత్మక కార్యక్రమంగా ఉండాలని మా తపన.

దీనికి సంబంధించి, గత సంచికలో, విజేతలను గుర్తించే సమగ్ర ప్రక్రియను వివరించాము. ఈ సంచికలో, మేము ప్లాన్ చేస్తున్న వివిధ అవార్డుల గురించి పాఠకులకు చెప్పాలనుకుంటున్నాము.

**ఫిలాంత్రోపి ఇంపాక్ట్ పురస్కారాలు:** ఇది మన కులసమాజంలో దాతృత్వ సేవలో నిమగ్నమై, సమయం & వనరుల పరంగా అనుగుణ్యముగా సహకారం అందిస్తూ లబ్ధిదారులపై, ముఖ్యంగా శిష్టకరణాలపై, అర్థవంతమైన ప్రభావాన్ని కలిగిస్తున్న వారి కోసం. వ్యక్తులు మరియు సమూహాలు/సంఘాల కోసం వేర్వేరు అవార్డులు ఉంటాయి.

**లేఖ సాహిత్య పురస్కారం:** అర్థవంతమైన, ఆలోచనాత్మకమైన & సృజనాత్మక కంటెంట్తో తమదైన ముద్ర వేసి, గుర్తింపు పొంది, క్రమం తప్పకుండా అవార్డులు గెలుచుకునే కవులు, రచయితలు, గ్రంథకర్తలు మొదలైన వారికి ఈ అవార్డు ఉంటుంది. సమకాలీన సాహిత్యకారులు ప్రధానంగా పరిగణించబడతారు.

**అత్యుత్తమ వ్యాపారవేత్త పురస్కారం:** ఒక విజయవంతమైన వ్యాపారాన్ని, లేదా ఒక ఔత్సాహిక స్టార్టప్, మొదలైనవి నడుపుతున్న వ్యక్తులను గౌరవించడం కొరకు ఈ పురస్కారం. ఉపాధి కల్పనకు, శిష్టకరణల ప్రయోజనంకు అదనపు క్రెడిట్ ఉంటుంది. కార్పొరేట్ ప్రపంచంలో గుర్తింపు/ అవార్డులు కూడా పరిగణించబడతాయి.

**టాలెంట్ పురస్కారాలు:** ప్రత్యేకమైన లేదా అసాధారణమైన ప్రతిభ కలిగిన వ్యక్తులు, జాతీయ/ అంతర్జాతీయ గుర్తింపుతో, ఇతరులకు తమ విజయాల ద్వారా లేదా మార్గదర్శత్వం ద్వారా స్ఫూర్తినిఅందించే వారు ఈ అవార్డుకు అర్హులు. ఇందులో యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు వేరుగా అవార్డు వర్గం ఉంటుంది.

**న్యూస్‌మేకర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం:** ఏ రంగంలోనైనా ముఖ్యమైన సాధకులు, వార్తల్లో వచ్చినవారు, తద్వారా మన కమ్యూనిటీకి గర్వకారణం అయినవారు, ఈ అవార్డుకు అర్హత పొందుతారు.

**యూట్యూబర్స్ ఇన్ఫ్లుయెన్సర్ పురస్కారం:** నాణ్యమైన కంటెంట్‌ను అందిస్తూ, సముచిత అంశాలను అడ్రస్ చేస్తూ, మెట్రిక్‌లు మరియు ఎనలిటిక్‌ల పరంగా చెప్పుకోదగ్గ ప్రేక్షక బలంతో, ఇతరులపై చెప్పుకోదగ్గ ప్రభావం చూపిస్తున్నవారు ఈ అవార్డుతో గౌరవించబడతారు.

**ఇతర అవార్డులు:** పైన పేర్కొన్న అన్ని అవార్డులు సమగ్ర మూల్యాంకన ప్రక్రియ ద్వారా నిర్ణయించబడతాయి. ఐతే మరి కొన్ని ప్రత్యేక సిఫార్సు ఆధారిత అవార్డులు ఉంటాయి. కమ్యూనిటీ వెల్ఫేర్‌కు గతంలో సేవ చేసినవారికి **కమ్యూనిటీ లెగసీ అవార్డు**, సమకాలీన కమ్యూనిటీ నాయకులకు **శిష్టకరణం స్టాల్వార్ట్ ఆనర్స్** మరియు లేఖ వంటి ఐక్యవేదిక నిర్దిష్ట కార్యక్రమాలకు సహకరించేవారికి **లేఖ ధన్యవాద అవార్డులు** ఉంటాయి.

కాబట్టి, పాఠకులారా, ఇదంతా త్వరలో రాబోతోంది! మరిన్ని వివరాల కోసం వేచి చూడండి...

### లేఖ సంపాదకీయ బృందం

| | | |
|---|---|---|
| ముఖ్య సంపాదకులు | : | జన్నుమహంతి చంద్రబాబు (80748 00939) |
| ముఖ్య ప్రచురణకర్త | : | ఆదివిష్ణు వందన (80560 18566) |
| ఉప సంపాదకులు | : | రవి కరకవలస (96522 33372) |
| ఉప ప్రచురణకర్త | : | దశమంతరావు శిల్ప |
| సహ సంపాదకులు | : | మంత్రి నరసింహారావు (87127 15448) |
| | | ఆవిలాల శ్రీధర్ (7075735811) |
| | | ఆర్తి పట్నాయక్ (83191 11213) |
| గౌరవ సంపాదకులు | : | సదాశివుని లక్ష్మణరావు (92477 83307) |
| వ్యవస్థాపక ప్రచురణకర్త | : | శేఖరమంత్రి నరహరినాథ్ (98814 03533) |

### అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org
కో-ఆర్డినేటర్: భరత్ వికాస్ ((71717 82976

https://skiv.online/VivahaVedika
కో-ఆర్డినేటర్: నరేష్ డి (96405 67625)

https://www.facebook.com/sistakaranam.community
కో-ఆర్డినేటర్: యజ్ఞ వివేక్ (63018 56878)